# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 20 | మంగళవారం 21-01-2025 | పేజీలు : 12 | వెల-6




దావోస్ లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు..




## వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రులు

## మంత్రులతో కలిసి స్విట్జర్లాండ్ పర్యటన

## జ్యూరిచ్ ఎయిర్ పోర్ట్ లో కలిసిన రెండు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల అరుదైన కలయికకు సంబంధించిన ఫొటో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. విదేశీ పెట్టుబడుల కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందంతో సీఎం రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లారు. ఇదే సదస్సులో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్ తో కలిసి దావోస్ కు వెళ్లారు. విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, మంత్రులకు యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో విమానాశ్రయంలోనే ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని చంద్రబాబు కలుసుకున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మర్యాదపూర్వకంగా పలకరించుకున్నారు. మంత్రుల బృందంతో కలిసి ఎయిర్ పోర్ట్ లో ఫొటోలు దిగారు. తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు భుజంపై ఏపీ సీఎం చంద్రబాబు చేతులేసి, షేక్ హ్యాండ్ ఇస్తూ దిగిన ఫొటో ప్రస్తుతం వైరల్ గా మారింది. అనంతరం రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ఇరువురు సీఎంలు చర్చించుకున్నారు.



# ఇండియన్ అంబాసిడర్‌తో సీఎం

దావోస్ లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు

తరలి వెళ్లిన చంద్రబాబు టీమ్

జ్యూరిచ్ ఎయిర్ పోర్టు నుంచి హిల్టన్ హోటల్ కు

వెళ్లిన ఏపీ బృందం

పల్లె వెలుగు చీఫ్ బ్యూరో



స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఉన్నతాధికారులు తరలి వెళ్లిన సంగతి తెలిసిందే. కాగా, జ్యూరిచ్ చేరుకున్న చంద్రబాబు ఎయిర్ పోర్టు నుంచి హిల్టన్ హోటల్ కు వెళ్లారు. స్విట్జర్లాండ్ లో భారత రాయబారి మృదుల్ కుమార్ తో భేటీ అయ్యారు. ఆయనతో పలు అంశాలపై చర్చించారు. అనంతరం, పలువురు పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పారిశ్రామిక అనుకూల వాతావరణం ఉందని వారికి తెలియజేశారు.




# ఎంత కావాలో చెప్పండి!

**అధికారపార్టీ నేతలకు ఒడిశా వ్యాపారుల ఆఫర్**

**సరిహద్దు రీచ్‌ల నుంచి ఇసుక అక్రమ రవాణా**

**అడ్డదారుల్లో తరలింపు.. అధిక ధరకు విక్రయాలు**

**ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న కొందరు తమ్ముళ్లు**

**మాకు ఇసుక ఇస్తే.. మీకు ఎంత కావాలో చెప్పండి.**

**మీరు ట్రాక్టర్లలోకి ఇసుక లోడ్ చేస్తే చాలు. తరలించే బాధ్యత మేమే చూసుకుంటాం.**




వివరాలు 2లో


“ ఇదీ అధికారపార్టీ నేతలకు ఒడిశాకు చెందిన ఇసుక వ్యాపారుల ఇచ్చిన ఆఫర్. ముందుగా వారు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. రోజూ ఆంధ్రాలోని సరిహద్దు రేవుల నుంచి ఇసుకను అక్రమంగా ఒడిశాకు తరలిస్తున్నారు. వారు సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారు. “

మెళియాపుట్టి చీఫ్ బ్యూరో పల్లె వెలుగు



# ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ

జ్యూరిచ్ లో మంత్రి లోకేశ్ ను కలిసిన స్టోన్ క్రాఫ్ట్ ప్రతినిధులు



**వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన లోకేశ్**

**జ్యూరిచ్ లో స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ తో కీలక సమావేశం**

**అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఎదుగుతోందన్న లోకేశ్ ప్రాజెక్టులకు 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తామని హామీ**

ఆంధ్రప్రదేశ్ లో ప్రొఫెషనల్ గోలార్ఫ్స్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా ప్రామాణిక గోల్ఫ్ సిటీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్... స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ ప్రతినిధులను కోరారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు జ్యూరిచ్ వెళ్లిన మంత్రి లోకేశ్ తో స్టోన్ క్రాఫ్ట్ గ్రూపు స్ట్రాటజిక్ గ్లోబల్ అడ్వయిజర్ ఫణి శ్రీపాద, సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందరరేగా ఫణి శ్రీపాద మాట్లాడుతూ... ప్రతిపాదిత ప్రపంచ స్థాయి గోల్ఫ్ సిటీ ఏపీలో ఏర్పాటైతే రాష్ట్రంలో పర్యాటకంతోపాటు ఆర్థికాభివృద్ధి చెందడమేగాక ప్రపంచ క్రీడా గమ్యస్థానంగా ఏపీ మారుతుందని అన్నారు. ప్రధాన నగరాల్లో ప్రణాళికాబద్ధమైన %ూ+ూ% బ్రాండెడ్ గోల్ఫ్ కోర్సులను ప్రారంభించేందుకు భారతీయ కంపెనీలతో తాము భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు చెప్పారు. 2007లో స్థాపితమైన స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ ‘ఉడ్స్ శంషాబాద్’ ప్రాజెక్టులో 153 వృక్షజాతులకు చెందిన 4.5 లక్షల చెట్లతో అతిపెద్ద ‘మియావాకీ ఫారెస్టు’ను సృష్టించిందని తెలిపారు.


-మిగతా 2లో


## కాబోయే సీఎం లోకేశ్ అంటూ జ్యూరిచ్ లో మంత్రి భరత్ ప్రసంగం...



దావోస్ పర్యటనకు వెళ్లిన చంద్రబాబు తదితరుల

జ్యూరిచ్ లో తెలుగు కమ్యూనిటీ ఆధ్వర్యంలో

మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం

కాబోయే సీఎం లోకేశ్ అంటూ భరత్ వ్యాఖ్యలు

ఎక్కడికి వచ్చి ఏం మాట్లాడుతున్నారంటూ

చంద్రబాబు ఆగ్రహం


2లో




# ఏఎంసీల రిజర్వేషన్లు కొలిక్కి..

ఒంగోలు చీఫ్ బ్యూరో పల్లె వెలుగు


వివరాలు 2లో


**ఒంగోలులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం**

**సీఎం హెచ్చరికతో సైలెంట్ అయిన ఎమ్మెల్యేలు**

**వారితో మంత్రులు ఆనం, డోలా చర్చలు**

**అటు మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి జోక్యం**

“ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)ల పాలక మండళ్ల రిజర్వేషన్ల వ్యవహారం ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. ఈ విషయంలో అధికార టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిల అభ్యంతరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీరియస్‌గా స్పందించడంతో అడుగు ముందుకు పడింది. ఆయా జిల్లాల వారీ ఉన్న ఏఎంసీ చైర్మన్ల పదవుల్లో సగం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు.. అందులోనూ మహిళలకు ఇవ్వాలని ప్రభుత్వం నిర?యించింది. సంబంధిత ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల ఇన్‌చార్జిలతో మాట్లాడి రిజర్వేషన్లు ఖరారు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఆ మేరకు రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసినట్లు సమాచారం. “

## ఏఎంసీల రిజర్వేషన్లు కొలిక్కి..

ఏఎంసీల రిజర్వేషన్ల ప్రక్రియ కొలిక్కివచ్చింది. అందుకు సంబంధించిన కసరత్తు పూర్తయ్యింది. వాటిని త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. తొలుత అత్యధిక జిల్లాల కలెక్టర్ల ప్రతిపాదనలను ఎమ్మెల్యేలు వ్యతిరేకించారు. ఎక్కువ మంది తమ పరిధిలోని ఏఎంసీ చైర్మన్ పదవులను జనరల్ కేటగిరీలో ఉంచాలని పట్టుబట్టారు. దీంతో పరిస్థితిని చక్కదిద్దే బాధ్యతలను ఇన్‌చార్జి మంత్రులకు టీడీపీ అధిష్టానం అప్పగించింది. తదనుగుణంగా జిల్లాకు సంబంధించి ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రంగంలోకి దిగారు. అయినప్పటికీ కొత్త జిల్లాతోపాటు ఉమ్మడి ప్రకాశంలో కూడా రిజర్వేషన్లపై స్పష్టత రాలేదు. అనేక మంది ఎమ్మెల్యేలు తమ ఏఎంసీని జనరల్ కేటగిరీలో ఉంచాలని పట్టుబట్టడంతో తిరిగి సమస్య ముఖ్యమంత్రి వద్దకు వెళ్లింది. అలా సీఎం దృష్టికి వెళ్లిన జిల్లాల్లో ఉమ్మడి ప్రకాశం కూడా ఉంది.

**జనాభా ప్రాతిపదికనే..**

మొత్తం పరిస్థితిని సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటు ఇన్‌చార్జి మంత్రులు, అటు కలెక్టర్లకు రిజర్వేషన్ల విధానాలను తూచా తప్పకుండా అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇన్‌చార్జి మంత్రులతో ఆయన ప్రత్యేకంగా టెలీకానారెన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 'పల్నాడు జిల్లాలో ఇన్‌చార్జి మంత్రి రవికుమార్ ఎమ్మెల్యేలను తన ఇంటికి పిలిపించుకొని అందర్నీ సమావేశపర్చి ఏకాభిప్రాయంతో పదవుల రిజర్వేషన్లు పూర్తిచేశారు. అదే పద్ధతిలో మీరూ చేయాలి' అని ఆదేశించారు. అప్పటికీ వినకపోతే తానే జోక్యం చేసుకొని ఆయా ఏఎంసీల పరిధిలో ఉన్న జనాభా ప్రాతిపదికన ఖరారు చేస్తానని స్పష్ట చేశారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇటు ప్రకాశం ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లాకు చెందిన మంత్రి స్వామి.. అటు బాపట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రి పార్థసారథి, ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి రవికుమార్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో ఇన్‌చార్జి మంత్రులు గత ఐదు రోజుల నుంచి టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులతో సీఎం ఆదేశాలు చెప్పి అనేక ఏఎంసీల రిజర్వేషన్లపై ఒక అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది.

**మీరే అర్థం చేసుకోకపోతే ఎలా..?** దర్శి, కనిగిరి ఏఎంసీలను ఎస్సీలకు రిజర్వు చేశారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నియోజకవర్గ పరిస్థితిని వివరించగా మీరు కూడా పరిస్థితి అర్థం చేసుకోకపోతే ఎలా అని మంత్రులు ఆనం, స్వామిలు ఒత్తిడి చేసినట్లు తెలిసింది. కందుకూరు పదవిని బీసీలకే రిజర్వు చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించినట్లు ప్రచారంలో ఉంది. అందుకు అనుగుణంగా ఆర్థికంగా బలవంతుడైన ఒక బీసీ నాయకుడికి చైర్మన్ పదవిపై హామీ కూడా ఇచ్చినట్లు నియోజకవర్గంలో ప్రచారం జరుగుతోంది. అద్దంకి నియోజకవర్గంలో రెండు ఏఎంసీలు ఉండగా మంత్రి రవికుమార్ సూచనలు పరిగణనలోకి తీసుకొని అద్దంకిని ఎస్సీకి, సంతమాగులూరు (మార్టూరు) ఏఎంసీని జనరల్ కేటగిరీకి రిజర్వు చేసినట్లు సమాచారం. పర్చూరు ఏఎంసీని జనరల్ కేటగిరీలో ఉంచాలని భావిస్తున్నప్పటికీ జిల్లా మొత్తంపై రిజర్వేషన్ల వ్యవహారం కొలిక్కి వచ్చిన తర్వాత ఖరారు కావచ్చని తెలిసింది. దాన్ని జనరల్ మహిళకు కేటాయిస్తున్నట్లు సమాచారం. చీరాల నియోజకవర్గం విషయంలో ఎమ్మెల్యే కొండయ్య బీసీ అయినందున వేరే వర్గంకు రిజర్వు చేయాలని కలెక్టర్ ప్రతిపాదించినట్లు తెలిసింది. చివరకు బీసీ మహిళకు కేటాయించనున్నట్లు సమాచారం. రానున్న మూడు, నాలుగురోజుల్లో ఈ రిజర్వేషన్లపై అధికారికంగా తుది నిర?యం తీసుకొని ప్రకటించే అవకాశం ఉంది.

## ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ..

పర్యావరణ సహిత లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లలో తమ సంస్థ ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. శంషాబాద్ ప్రాజెక్ట్ విస్తరణ, గోవా వుడ్స్ ప్రాజెక్ట్, %ూ+ూ% బ్రాండెడ్ గోల్ఫ్ సిటీ ఏర్పాటు తమ సంస్థ భవిష్యత్ లక్ష్యాలుగా వారు వివరించారు.

తాము పీజీఏ కొలాబరేషన్ తో గోల్ఫ్ సిటీ ఏర్పాటు చేస్తున్నందున ఆ సంస్థ గోల్ఫ్ నిపుణులను ధృవీకరించడమేగాక ప్రధాన టోర్నమెంట్లను నిర్వహిస్తుందని తెలిపారు. పీజీఏకు ప్రపంచవ్యాప్తంగా 14 దేశాలలో 17 బ్రాండెడ్ ప్రాపర్టీలు ఉన్నాయని, దాదాపు 29 వేల మంది సభ్యులను కలిగి ఉండగా, వారు 60 దేశాలలో గోల్ఫ్ పరిశ్రమలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారని చెప్పారు.

ఈ సందరరేగా మంత్రి లోకేశ్ స్పందిస్తూ... ఏపీ రాజధాని అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచస్థాయి నగరంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలుచేయడమేగాక దేశంలోని మరే రాష్ట్రంలో లేనివిధంగా ప్రోత్సహకాలను అందజేస్తోందని చెప్పారు. పూర్తిస్థాయి బ్లూప్రింట్ తో వస్తే 15 రోజుల్లో ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు అన్ని అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు

## కాబోయే సీఎం లోకేశ్ అంటూ జ్యూరిచ్ లో మంత్రి భరత్ ప్రసంగం...

స్విట్జర్లాండ్ లోని జ్యూరిచ్ లో తెలుగు కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ప్రసంగం సీఎం చంద్రబాబును ఆగ్రహానికి గురిచేసింది. భవిష్యత్తులో ఏపీ ముఖ్యమంత్రి నారా లోకేశ్ గారే అంటూ భరత్ ప్రసంగించారు. ఎవరు కాదన్నా ఇది జరిగి తీరుతుందనే కోణంలో ఆయన వ్యాఖ్యానించారు. ఇదే వేదికపై ఉన్న సీఎం చంద్రబాబు... మంత్రి భరత్ పై మండిపడ్డారు. వ్యక్తిగత అభిప్రాయాలు ఇలాంటి వేదికలపై మాట్లాడొద్దని హెచ్చరించారు. ఎక్కడికి వచ్చి ఏం మాట్లాడుతున్నారు మీరు... మనం వచ్చిన పనేమిటి... మీరు మాట్లాడుతున్నదేమిటి... అసందర్భ ప్రసంగాలు చేయొద్దని మందలించారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేయొద్దని స్పష్టం చేశారు. కాగా, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ఉన్నారు.

## ఎంత కావాలో చెప్పండి!

ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఇసుక దందా యథేఛగా సాగుతోంది. ఒడిశా వ్యాపారులు ముందుగా ఇక్కడి అధికారపార్టీ నేతలతో బేరసారాలు కుదుర్చుకుని ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ఎంత డబ్బులు కావాలన్నా ఇస్తామని, ట్రాక్టర్లలో ఇసుక లోడ్ చేస్తే.. రవాణా బాధ్యత తాము చూసుకుంటామని స్పష్టం చేస్తున్నారు. కాగా వైసీపీ పాలన మాదిరి ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం.. సీనరేజ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా వదులుకుంది. నిరీ?త ధరకు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తోంది. కాగా.. కొంతమంది అధికారపార్టీ నాయకులు మాత్రం ఇసుకరేవులను కల్పవృక్షాలుగా మార్చుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పాతపట్నం నియోజకవర్గంలో ఆకులతంపర, నివగాం వద్ద ఇసుక రీచ్‌లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కాగా.. ఈ రీచ్‌ల్లో ఇసుకను కొంతమంది ఒడిశాకు అధికంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రీచ్‌ల వద్ద యంత్రాలతో ఇసుకలోడ్ చేసినవారికి డబ్బులు ఎర చూపి.. ఒడిశాకు రోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, ట్రిప్పర్లతో అడ్డదారుల్లో అక్రమ రవాణా చేస్తున్నారు. పాతపట్నం ఆల్ ఆంధ్రా రోడ్డు నుంచి మెళియాపుట్టి మీదుగా మహేంద్రతనయ నది పక్కన దారి గుండా ఒడిశా తరలిస్తున్నారు. పాతపట్నం వద్ద పోలీసులు చెక్‌పోస్టు ఏర్పాటు చేసిన ప్రయోజనం కనిపించడం లేదు. మెళియాపుట్టి నుంచి అకరఖండి మీదుగా జంగలపాడు జంక్షన్‌కు తరలించి.. నిల్వలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆంధ్రాలో ఇసుక ఉచితంగా దొరుకుతున్నా.. ఒడిశాలో మాత్రం ట్రిప్పర్ లోడు రూ.20వేలకు విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ లోడు రూ.5,500 వరకు విక్రయిస్తూ.. జంగాలపాడు వరకూ రవాణా చేస్తున్నారు. అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు తరలించాలంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.

**చెక్‌పోస్టులు తప్పించుకుని..** ఇసుక అక్రమ రవాణా నియంత్రణ కోసం ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి సరిహద్దు ప్రాంతాల్లో పోలీసు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. వసుంధర, పాతపట్నం వంతెన వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పోలీసు నిఘా పెట్టారు. దీంతో అక్రమార్కులు కొత్తూరు, హిరమండలంలోని వంశధార నదుల నుంచి ఇసుక లోడ్ చేసి.. పాతపట్నం మీదుగా ఆల్ ఆంధ్రా రహదారిపై నుంచి మెళియాపుట్టి మూడురోడ్ల జంక్షన్‌కు చేరుకుంటున్నారు. అక్కడి నుంచి మహేంద్రతనయ నది పక్కదారి గుండా ఒడిశాకు ఇసుకను తరలిస్తున్నారు. ఒడిశా రిజిస్ట్రేషన్ ట్రాక్టర్ల ద్వారా అధికమొత్తంలో ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారు. పోలీసులు, అధికారులు మరింత దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

**నిఘా ఉంచాం** ఆంధ్రా నుంచి ఒడిశాకు ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాం. అవసరమైతే మెళియాపుట్టి-బిన్నాళ రోడ్డులో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు చేయటానికి తహసీల్దార్‌తో మాట్లాడాం. ఒడిశాకు ఇసుక తరలిస్తే వాహనాలు సీజ్ చేస్తాం.

## యూపీలో కుంభమేళాతో లక్షల మందికి తాత్కాలిక ఉపాధి





వివిధ రంగాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా లెక్కలు

పర్యాటక, ఆతిథ్య రంగంలో 4.5 లక్ష మందికి ఉపాధి! రవాణా రంగంలో 3 లక్షల మందికి ఉపాధి! యూపీలో ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాతో దాదాపు 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభిస్తోందని గ్లోబల్ టెక్నాలజీ అండ్ డిజిటల్ టాలెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ అంచనా వేసింది. వివిధ రంగాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఆ సంస్థ సీఈవో సచిన్ అలగ్ లెక్కలు వేశారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26న ముగుస్తుంది. 45 రోజుల పాటు జరగనున్న ఆధ్యాత్మిక కార్యక్రమానికి 40 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా. ఈ కార్యక్రమంతో యూపీలో ఆర్థికవృద్ధి, తాత్కాలిక ఉపాధి కల్పన జరుగుతుందని సచిన్ అలగ్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రభావం పలు రంగాలపై కనిపిస్తోందన్నారు. ఒక్క పర్యాటక, ఆతిథ్య రంగాల్లోనే సుమారు 4.5 లక్షల మందికి ఉపాధి లభించవచ్చని వ్యాఖ్యానించారు. హోటల్ స్టాఫ్, టూర్ గైడ్, పోర్టర్లు, ట్రావెల్ కన్సల్టెంట్లు, ఈవెంట్ కోఆర్డినేటర్లుగా పలువురికి పని దొరుకుతుందని పేర్కొన్నారు. రవాణా రంగంలో డ్రైవర్లు, సప్లై చైన్, చైన్ మేనేజర్లు, ఇతర సేవలు అందించేందుకు 3 లక్షల మంది అవసరం ఉండవచ్చన్నారు. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడిక్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు దక్కుతాయన్నారు. దర్శన్ యాప్స్, రియల్ టైమ్ ఈవెంట్ అప్‌డేట్ ప్లాట్‌ఫామ్స్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాల్లో సేవలు అందించడానికి దాదాపు 2 లక్షల మంది అవసరం ఉండటంతో ఐటీ రంగ నిపుణులకు డిమాండ్ ఏర్పడుతుందన్నారు.

# ఇసుగేస్తోంది!

**ఉచిత ఇసుకతో ఇబ్బంది**
**గోదావరి నిండా ఇసుక**
**ఓపెన్ కాని ర్యాంపులు**
**అంతుపట్టని అధికారుల వైఖరి**
**ర్యాంపులపై ప్రచారమే..**
**కేటాయింపులు శూన్యం**
**అతి చేస్తున్న అధికారులు**



(రాజమహేంద్రవరం- పల్లె వెలుగు

జిల్లాలో ఉచిత ఇసుక అమలు విధానం ఆది నుంచి గందరగోళంగానే ఉంది. మధ్యలో కొద్ది రోజులు బాగానే నడిచినా తిరిగి మామూలై పోయింది. ఎక్కడ ఏం జరుగుతుందో కానీ జిల్లాలో గోదావరి నిండా ఇసుక ఉన్నా దానిని వెలికితీసి సరఫరా చేసే విధానాల్లో సరైన పద్ధతి అవలంభించడంలేదు. ఈ పాటికే జిల్లా లోని అన్ని ర్యాంపులు తెరిచి ఉంటే స్టాక్ పాయింట్లలో ఇసుక కొండలు మాదిరిగా ఉండేది. అన్ని ర్యాంపులకు అనుమతులివ్వక పోవ దం.. కొన్ని ర్యాంపులకు అనుమతిచ్చినా వాటిని కొనసాగించే పరిస్థితులు లేకపోవడంతో ఇసుక విషయం పెద్ద రచ్చగా మారింది. దీంతో ప్రజా ప్రతినిధులు ,అ?ధికారులు బ్యాడ్ అవుతున్నారు.

**ర్యాంపులున్నా..ఏం లాభం**

జిల్లాలో అఖండ గోదావరి ఉంది. బ్యారేజీ దిగువన ర్యాంపులు ఉన్నాయి. గోదావరిలో తరగ నంత నాణ్యమైన ఇసుక ఉంది. సీతానగరం మండలం, రాజమండ్రి రూరల్ మండలం, తాళ్లపూడి మండ లం, పెరవలి, నిడదవోలు మండలాలపరిధిలో అనేక ఓపెన్ రీచ్‌లకు అనుమతి ఇవ్వొచ్చు. పట్టా భూములు, జిరాయితీ భూముల్లో కూడా అనుమతులు ఇవ్వొచ్చు. కానీ క్షేత్రస్థాయిలో ర్యాంపులు అందుబాటులోకి రావడంలేదు. అనుమతి పొందిన ర్యాంపులు ఓపెన్ కావడంలేదు. జిల్లాలో సుమారు 100కు పైగా బోట్స్‌మన్ సొసైటీలకు అనుమతిచ్చినట్టు గతం లో అధికారులు ప్రకటించారు. పనిచేయని సొసైటీలపై చర్యలు తీసుకుంటామని సాక్షాత్తూ కలెక్టర్ ప్రకటించారు. బోట్స్‌మన్ సొసైటీలకు అనుమతిస్తూ కేటాయించిన ఇసుక తీత పూర్త యిన వెంటనే మరిన్ని కేటాయింపులు ఇవ్వాల్సి ఉంది. అక్కడా జాప్యమే జరుగుతోంది. కొవ్వూరు మండలంలోని వాడపల్లి, ఔరంగాబాద్ వంటి బోట్స్‌మన్ సొసైటీలకు ఇప్పటికీ తిరిగి కేటా యింపులు జరపలేదు. గాయత్రికి కేటాయిం చినా పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదు. కొవ్వూరు వైపు కొన్ని, కోటిలింగాల ర్యాంపులు మాత్రం పనిచేస్తున్నాయి. ఎక్కడా ఇసుక లేకపో వడంతో రాత్రి సమయంలో గోదావరిలో ఇసుక డ్రెడ్జింగ్ చేసేస్తున్నారు.

**సమస్యలు..ఓపెన్?**

సీతానగరం, పెరవలి తదితర ప్రాంతాల్లో టెండర్లు పిలిచి కొన్ని ర్యాంపులకు అనుమతి చ్చారు. అవి ఇప్పటికీ ప్రారంభం కాలేదు. వేమ గిరి ర్యాంపు పనిచేయడంలేదు. గతంలో నిబం ధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరగ దంతో వంగలపూడి 1,2, జీడిగుంట ర్యాంపుల్లో కాంట్రాక్టర్ల ఒప్పందాన్ని రద్దు చేసి కొత్తవారికి ఇచ్చారు. అయినా తిరిగి ప్రారంభం కాలేదు. పెరవలి, నిడదవోలు మండలాల్లో కూలి రేటుకు పట్టుపట్టడంతో అక్కడ ర్యాంపులన్నీ ఆగిపోయాయి. కాతేరులో ర్యాంపులకు అనుమతి లేదు. మరో 10 ఓపెన్ రీచ్‌లకు, ఆరు సెమీ మెకనైజ్డ్ బోట్లకు త్వరలో అనుమతివ్వనున్నా మని, మరో 77 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యత ఉంటుందని చాలా రోజులుగా ప్రకటి స్తున్నారు. కానీ ఇంత వరకూ అమలుకాలేదు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ మీటింగ్‌లు క్రమం తప్పకుండానే జరుగుతున్నాయి. కానీ కమిటీలో తీసుకున్న నిర?యాలు అమలు జరగడం లేదు.

**మాటలే.. చేతల్లేవ్..**

జిల్లాలో 9 ఓపెన్ రీచ్‌ల వద్ద 5,51,00 మెట్రిక్ టన్నుల ఇసుక, 10 డీసిల్టేషన్ పాయి ంట్ల వద్ద 5,37,018 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని సోమవారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఈ మేరకు జిల్లా ఇసుక కమిటీ సమావేశంలో ప్రకటించారు. అయితే జిల్లాలో 9 ఓపెన్ రీచ్‌లలో ఒక్కటీ పనిచేయడం లేదు. సెమీ మెకనైజ్డ్ ఓపెన్ రీచ్‌లకు పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. నిడదవోలు మండలం పురుషో త్తపల్లి ర్యాంపునకు వచ్చే నెల 10న, కొవ్వూరు ఆరికరేవులకు 11న, తాడిపూడి ర్యాంపు, ప్రక్కి లంక రీచ్‌లకు 12, పెండ్యాల, చిడిపి, సింగవరం ర్యాంపులకు 13న బహిరంగ వేలం నిర్వ హించనున్నారు. వేమగిరి-ఎ, తీపర్రు-ఏ,బీ, జీడిగుంట - ఏ,బీలు, పందలపర్రుల్లో మెకనైజ్డ్ బోట్ల అను మతికి ప్రతిపాదనలు చేయాలని ఆదేశించారు.

**కూటమిలోనూ ఆర్కే కుంపటి?**

వైసీపీ ప్రభుత్వం హయాంలోనే గుత్తగా ఇసుక వ్యాపారం చేసిన ఆర్కే ప్రస్తుత కూట మి ప్రభుత్వంలోనూ డ్రెడ్జింగ్‌కు పాల్పడు తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అంతే కాకుం డా ఇసుకను ఎక్కువ ధరకు విక్రయించడం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోంది.



## ఆర్జీ కర్ హత్యాచార కేసులో దోషి సంజయ్ కుమార్ కు జీవితఖైదు




దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్ కతా ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ హత్యాచార కేసులో దోషి సంజయ్ రాయ్ కి శిక్ష ఖరారైంది. సంజయ్ రాయ్ కి కోల్ కతా సీల్దా కోర్టు జీవితఖైదు విధించింది. బీఎన్ఎస్ సెక్షన్లు 64, 66, 103/1 కింద సంజయ్ రాయ్ కి జీవితఖైదు విధించారు. మరణించేవరకు దోషిని జైలులోనే ఉంచాలని న్యాయమూర్తి తన తీర్పులో స్పష్టం చేశారు. అతడికి రూ.50 వేల జరిమానా కూడా విధించారు. అంతేకాదు, బాధితురాలి కుటుంబానికి రూ.17 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. అయితే, ఈ పరిహారం తీసుకునేందుకు మృతురాలి తల్లిదండ్రులు నిరాకరించారు. పరిహారం కాదు... మాకు న్యాయం కావాలి అని వారు స్పష్టం చేశారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

### జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**కడప, చీఫ్ బ్యూరో జనవరి,20 : పల్లె వెలుగు** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంత ృప్తి చెందేలా నిరీ?త గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంత ృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..లిరాజుపాలెం మండలం అరగడ వేముల గ్రామానికి కు చెందిన సి. సరళ అరగడ వేముల జడ్పి హై స్కూల్ నందు ఆయా పోస్ట్ లో రిజాయిన్ చేసుకోవాలని అభ్యర్థించారు. కడప రాజారెడ్డి వీధికి చెందిన కె. పవన్ రామ్ సిద్దవటం మండలంలో తన తండ్రి కె.బాలాజీ సుకుమార్ ఎస్.జి. టీచర్ గా పనిచేస్తూ తేదీ 13-5-2021 మరణించారని కారుణ్య ఉద్యోగ నియామకం కొరకు ప్రతిపాదనలు పంపాలని అభ్యర్థించారు. రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామానికి చెందిన రాచంరెడ్డి మాధవి చౌక ధరల దుకాణం డీలర్ నియామక ప్రక్రియ క్రింద నోటిఫికేషన్ విడుదల అయిందని తనకు డీలర్ గా నియామకానికి సహాయం చేయాలని కోరారు.





ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, జిల్లా వ్యవసాయశాఖాధికారి నాగేశ్వరరావు, ఎస్డీసి వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో తొలిసారిగా మెదడుకు అత్యాధునిక చికిత్స



### రక్తనాళం పగిలి.. మెదడులో అంతర్గత రక్తస్రావం

### 55 ఏళ్ల మహిళకు వెబ్ పరికరంతో చికిత్స

### అత్యాధునికం.. చాలా ప్రయోజనకరం

### కర్నూలు కిమ్స్ ఆస్పత్రి వైద్యుల ఘనత

**కర్నూలు పల్లె వెలుగు.....**మెదడులో కీలకమైన రక్తనాళం బాగా ఉబ్బిపోయి, పగిలిపోవడంతో అంతర్గత రక్తస్రావం అయిన ఓ మహిళకు ఆంధ్రప్రదేశ్‌లోనే తొలిసారిగా అత్యాధునిక పరికరంతో చికిత్స చేసి, కర్నూలు కిమ్స్ ఆస్పత్రి వైద్యులు ఊరట కల్పించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలిస్టు డాక్టర్ కసిరెడ్డి అశోక్ రెడ్డి తెలిపారు.

"కర్నూలు ప్రాంతానికి చెందిన 55 ఏళ్ల గ ృహిణి తీవ్రమైన తలనొప్పితో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చారు. ఆమెకు వెంటనే తగిన పరీక్షలు చేసి పరిశీలించగా, మెదడులో ఉండే ఒక పెద్ద యాంటీరియర్ కమ్యూనికేటింగ్ ఆర్టెరీ అనే రక్తనాళం ఉబ్బిపోయి, పగిలినట్లు గుర్తించాం. ఇది చాలా సంక్లిష్టమైన పరిస్థితి. ఇలాంటివాటికి ఇంతకుముందు శస్త్రచికిత్స చేసి క్లిప్పింగ్ లేదా కాయిలింగ్ లాంటివి చేసేవాళ్లం. కానీ ఈ రోగిలో పగులు బాగా ఎక్కువగా ఉండడం వల్ల ఆ విధానాలతో పూర్తి ఫలితం వచ్చే అవకాశాలు తక్కువ. దాంతో రాష్ట్రంలోనే తొలిసారిగా వెబ్ అనే అత్యాధునిక పరికరాన్ని ఉపయోగించి చికిత్స చేయాలని నిర?యించాం. శస్త్రచికిత్స అవసరం లేకుండా చిన్న రంధ్రంతోనే ఈ పరికరాన్ని అమర్చడంతో పగిలిన రక్తనాళాన్ని అతికించి, రక్తప్రసారం సాధారణంగా ఉండేలా చూడగలిగాం. ఈ టెక్నిక్‌లో అనేక సానుకూలతలు ఉన్నాయి. ముఖ్యంగా చికిత్సలో రిస్క్ తక్కువగా ఉంటుంది, సమయం తక్కువ పడుతుంది, రోగి త్వరగా కోలుకుంటారు. ఈ కేసులో సావిత్రి కోమా దశకు చేరుకోవడానికి ముందే కేవలం తీవ్రమైన తలనొప్పితోనే రావడం ఒక సానుకూలత. ఇలాంటి సందరాల్లో చాలామంది కోమాలోకి వెళ్లిపోతారు. ముందుగానే రావడం వల్ల ఆమెకు త్వరగా నయమైంది. వెబ్ పరికరం అమర్చిన రెండోరోజే ఆమె నడవగలిగారు. ఇంత అత్యాధునిక పరిజ్ఞానాన్ని ఆంధ్రప్రదేశ్‌కు పరిచయం చేసినందుకు ఎంతో గర్విస్తున్నాం. రాష్ట్రవాసులకు.. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం వారికి ప్రపంచస్థాయి వైద్య పరిజ్ఞానంతో అత్యాధునిక సేవలు అందించగలుగుతున్నాం. ఇలాంటి సంక్లిష్టమైన మెదడు చికిత్సలను కూడా చేయగల నైపుణ్యం, ఆధునిక పరికరాలు కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో ఉండడం వల్లే ఇవన్నీ సాధ్యమవుతున్నాయి. దేశంలో అతి కొద్ది కేంద్రాల్లో మాత్రమే ఇలాంటివి ఉన్నాయి" అని డాక్టర్ అశోక్ రెడ్డి వివరించారు.

# గోరంట్ల నుండి 27 వైసీపీ కుటుంబాలు టీడీపీ లో చేరిక





### గోరంట్ల మండలం వైసిపి మాజీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప తెలుగుదేశం గూటికి చేరిక .

### బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రి సవిత సమక్షంలోవైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు

### ఎన్డీఏ కూటమి అభివృద్ధి చూసి అధికార పార్టీ వైపు అడుగులు ...

**అనంతపురం చీఫ్ బ్యూరో జనవరి 20 పల్లె వెలుగు..** పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం లో వైఎస్ఆర్ సీపీ చెందిన మాజీ మండల కన్వీనర్ మలసముద్రం పంచాయతీ కు చెందిన లక్ష్మీ నరసప్ప తో పాటు 27 వైసిపి కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ మంత్రి సవిత కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలల లోనే జరుగుతున్న అభివ ృద్ధిని చూసి టిడిపి వైపు ఆకర్షితులైనట్లు పార్టీలో చేరిన నేతలు చెబుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రం అభివ ృద్ధి జరగలేదని కూటమీ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేగంగా అభివ ృద్ధి చేస్తున్నారని కొనియాడారు.



ప్రత్యేకించి పెనుకొండ నియోజకవర్గం ను మంత్రి సవిత ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు.. నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివ ృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదోని కబాడీ క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక..








**ఆదోని పల్లె వెలుగు** ఈనెల 19వ తేదీన ఆదివారం. కర్నూల్ స్టేడియం నందు మహిళలు పురుషుల .71 .వ. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు. జిల్లా స్థాయి నందు ఎంపిక నిర్వహించారు. పురుషులు 40 క్రీడాకారులు.పాల్గొనగా 12. నెంబర్స్ ఎంపికయ్యారు.. మహిళ లు 20 క్రీడాకారులు కాను. 12 మంది క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ 13 జిల్లాల. 71.వ.రాష్ట్రస్థాయి. సీనియర్స్ మహిళలు పురుషులు కబడ్డీ టోర్నమెంట్ కు. మన ఆదోని నుంచి. %వా%.అవినాష్. అరుణ్ జ్యోతి నగర్. %ఖ%. సుమంగళ. హనుమాన్ నగర్.( %దీజూవ౨%.). కస్తూరిబాయ్ స్కూల్ అమ్మాయి.%దీ%. సంధ్య. %ు +.ా%. కాలనీ. అమ్మాయి ఎంపికయ్యారు. వీరు ఈనెల జనవరి 25 నుంచి 27వ తేదీ వరకు. విశాఖపట్నం జిల్లా అనకాపల్లి. అంకుపాలెంలో. 71 .వ. సీనియర్. పురుషుల మహిళల కబడ్డీ టోర్నమెంట్ జరుగుతుంది. వీరిని ఎంపిక చేసినందుకు. కర్నూలు జిల్లా కబాడీ అసోసియేషన్ సెక్రెటరీ ఆర్ సుభకర్ గారికి. ఆదోని సీనియర్ కబడ్డీ ప్లేయర్స్. ఫిలిప్స్ కబాడీ టీం కెప్టెన్. కోచ్. అమర్ ప్రకాష్ ఆదోని అభినందనలు తెలిపారు .

## జాతీయ బాలిక దినోత్సవ వక్తృత్వ పోటీలు

**-ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో**

**-ఈనెల 24వ తేదీ రామకృష? డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో**

**-7,8,9,10 తరగతుల బాలికలు పాల్గొనవచ్చు**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 20 . పల్లె వెలుగు** ఈనెల 24వ తేదీ జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం, మహిళ వైద్యుల విభాగం ఆధ్వర్యంలో 24వ తేదీ శుక్రవారం ఉదయం 10:00 నుండి రామక ృష? డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఏడు, ఎనిమిది,తొమ్మిది,పది తరగతులలో చదివే బాలికల కోసం వక్తృత పోటీలను నిర్వహించడం జరుగుతుంది. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలు, వాటిని ఎలా తొలగించాలి, బాలికల విద్య, వారి హక్కులు కాపాడాల్సిన ఆవశ్యకతపై అవగాహన పెంచే దిశగా ఈ పోటీలు జరుగుతాయి.తెలుగు, ఆంగ్ల భాషలలో వేరువేరుగా ఈ పోటీలు ఉంటాయి. ఒక విద్యార్థి ఒక భాషలో మాత్రమే పాల్గొనవలసి ఉంటుంది. రెండు భాషలలో ప్రథమ, ద్వితీయ, త ృతీయ మరియు రెండు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుంది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం అందజేయబడుతుంది.


Invitation
IMA
NANDYAL MISSION PINK HEALTH ( MPH)
ELOCUTION COMPETITION
Organising a National Girl Child elocution Competition.
For girls of 7th, 8th, 9th & 10th classes.
Topic: Dignity of Girls
English and Telugu Duration : 4 min
Date : 24th Jan' 2025, Time : 10:00 am to 12:00 pm
Venue : Vivekananda Auditorium, Nandyal.
Last date for registration:
22nd January "WhatsApp registration details to send:
1. Name 2. Class 3. School.
Terms and conditions :
1) Participants has to bring school Id card or letter from head master.
2).The decisions of the jury will be final.
3).Every participant will be given certificate as a token of appreciation.
4.) 1st,2nd,3rd and two special appreciation prizes .
Separately for Telugu and English.
5.) One student can participate either in English or Telugu only
6). For registration in WhatsApp and for further details
contact number : 9959307424, 9866055338.
Dr. C. Madhu Sudana Rao Dr. G. Ravi Krishna Dr. A. Vijaya Bhaskar Reddy
Dr. B.E. Panil Kumar Dr. O. Surendranath Reddy
Dr. C. Nagamani Dr. A. Aruna Kumari Dr. Susuma
Dr. U. Lakshmi Sowjanya

వక్త ృత్వపు పోటీ అంశం: ఆంగ్లంలో "డిగ్నిటీ ఆఫ్ గర్ల్స్" తెలుగులో "బాలికల గౌరవం".

## రవి హైబ్రీడ్ సీడ్స్ డైరీని ఆవిష్కరించిన చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



**పల్లె వెలుగు జనవరి 20** డోన్ పట్టణంలో ఎమ్ ఎస్ ఆర్ కార్యాలయం నందు రవి హైబ్రీడ్ సీడ్స్ రాయలసీమ జోనల్ మేనేజర్ శివ చౌదరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి రవి హైబ్రీడ్ సీడ్స్ డైరీ-2025 ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి మధు, భాస్కర్, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటలక్ష్మిని పరామర్శించి అండగా నేనుంటా మంత్రి సవిత



**అనంతపురం చీఫ్ బ్యూరో జనవరి 20 పల్లె వెలుగు** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం మునిమడుగు గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం వెంకటలక్ష్మి అనే మహిళ మీద వ్యక్తిగత కారణాలతో మహిళను జుట్టు కత్తిరించడంతో సోమవారం మంత్రి సవిత వెంకటలక్ష్మి గ ృహానికి వెళ్లి పరామర్శించి అధైర్య పడకు అండగా ఉంటామని నిందితులను వదిలే సమస్య లేదని తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు మహిళల జోలికి వస్తే ఎంతటి వారైనా సరే వదిలే ప్రసక్తే ఉండదని రాష్ట్ర బీసీ సంక్షేమ చేత జోలి శాఖ మంత్రి సవిత అన్నారు . కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను దత్తత తీసుకోండి.. మార్పు చూపించండి..

**ప్రజలకు సాయం చేస్తే గుండెల్లో పెట్టుకుంటారు.**
**సిఎస్ఆర్ నిధులతో కూడా పనులు చేపట్టవచ్చు..**
**జిల్లా,మండల అధికారులకు కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపు,,**

ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి,20 పల్లె వెలుగు విద్య ,వైద్యం, ఉపాధి ,పారిశుధ్య నిర్వహణ, మంచినీరు, మౌలిక సదుపాయాలు కల్పన, అక్షరాస్యత పెంపుదల వంటి అంశాలతో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి జిల్లా,మండల అధికారులు ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపు ఇచ్చారు.

సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో గ్రామాల దత్తత పై జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తో కలిసి నిర్వచించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రతి జిల్లా, మండల అధికారులు జిల్లాలోని ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఆదర్శగ్రామాల దత్తత అధికారులు తమ పరిధిలోని ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని ఆ గ్రామంలోని ప్రతీ కుటుంబం జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఎంచుకున్న గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల నిర్మాణం, ఇద్దరు మౌలిక సదుపాయాలకు అవసరమైన సహకారాన్ని తాము అందిస్తామన్నారు. ఇందుకు ముందుగా దత్తతకు ఎంపికకు తీసుకున్న గ్రామాల్లో గ్రామ సభ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు వాస్తవ సమాచారాన్ని సేకరించడంతోపాటు, ప్రజలకు కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. దత్తత తీసుకున్న గ్రామ అభివృద్ధికి సామాజిక అభివృద్ధికి సహకరించాలన్నారు. విద్య వైద్యం పారిశుద్ధ్యం స్థిరమైన జీవనోపాధి కమ్యూనిటీ మౌలిక సదుపాయాల లభ్యత మొదలైన సమస్యల పరిష్కారం, అక్షరాస్యత పెంపుదల మహిళా సాధికారతకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ రూపొందించిన ప్రొఫార్మా ఆధారంగా పేదల వివరాలను ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలన్నారు. వారికి ప్రభుత్వం నుండి అందవలసిన సంక్షేమ కార్యక్రమాలు పై సర్వే చేయాలన్నారు. అనంతరం ఆ గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతీ పేద కుటుంబాన్ని పేదరికం నుండి బయటకు తీసుకువచ్చేలా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు జరిగేలా మండల ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలను దత్తత తీసుకున్న అధికారులు ఆ గ్రామాల్లో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా





అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామంలో నిరుద్యోగ యువత వివరాలను సేకరించి, వారికి అభిరుచి కలిగిన అంశాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్నారు. గ్రామంలో త్రాగునీరు, పారిశుధ్యం, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## నమస్కారం చిహ్నం.
## నమస్కారం మన హిందూ సాంప్రదాయం.



మంత్రాలయం జనవరి 20 పల్లె వెలుగు : నమస్కారం మన హిందూ సంస్కారం. తూర్పు దిక్కుకు నమస్కరిస్తే మన తల్లిదండ్రులకు నమస్కరించినట్లు. ప్రతి మనిషికి తల్లిదండ్రుల ఎళీళీణం గొప్పది. పశ్చిమ దిక్కుకు తిరిగి చేసే నమస్కారం భార్యాబిడ్డలపై ప్రేమకు చిహ్నం. భార్యాబిడ్డల ఆలనాపాలనా చూడాలి. ఉత్తర దిక్కుకు నమస్కారం బంధుమిత్రులు ఆదరణకు కృతజ్ఞత చెప్పడం. బంధుమిత్రులను ఎప్పుడూ దూరం చేసుకోకూడదు. దక్షిణ దిక్కుకు నమస్కరిస్తే గురుపరంపరకు నమస్కరించి నట్లు. గురువులను గౌరవించాలి. భూమికి నమస్కారం చేయటం అంటే సాటి వారి ఆదరణకు కృతజ్ఞత తెలపడం. ఆకాశం వైపు నమస్కారం చేయటం మన పూర్వీకులైన మహాత్ములకు ప్రస్తుతం ఉన్న మహానుభావులకు ఆశీస్సులు కోరుతూ కృతజ్ఞతలు తెలపడం, అందువలన రోజూ ఒకసారి స్నానం చేశాక అన్ని వైపులకు తిరిగి నమస్కరించి అందరికి కృతజ్ఞతలు చెప్పవలెను. అప్పుడే మన జీవితాలు సాఫీగా కొనసాగు తాయని వేదకోవిదులు పేర్కొనడం గమనార్హం.

## పశు ఆరోగ్య శిబిరాలు.



సిరివెళ్ల. పల్లె వెలుగు పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 20.1.2025 నుండి 31.1.2025 వరకు పశు ఆరోగ్య శిబిరాలను పశుసంవర్ధక శాఖ ద్వారా నిర్వహిస్తుందని వెటర్నరీ డాక్టర్ దస్తగిరి తెలిపారు. ఇందులో భాగంగా సిరివెళ్ల పంచాయతీ మజార గ్రామమైన ఖాదరబాధర గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం గొర్రెలు మరియు మేకలకు నట్టం నివారణ మందులను మరియు 47 దూడలకు డి వర్మింగ్ చేసి 308 గొర్రెలు, మేకలు, గేద జాతి పశువులకు చికిత్స అందించడం అయింది. దీనివలన దూడలలో రక్తహీనతను తగ్గించడం, వయసుకు తగ్గ బరువు పెరగడం, పోషకాల లభ్యత వలన త్వరగా ఎదుగు రావడం వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడం జరుగుతుంది డాక్టర్ దస్తగిరి తెలిపారు. గరకోశ వ్యాధులకు చికిత్స అందించడం వలన పశువులు ఏడాది ఒక దూడను ఈని రైతులకు పాడి పెంపకం లాభాదాయకంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల పశువైద్య కేంద్రం పరిధిలోని డాక్టర్ దస్తగిరి, తులసమ్మ, దేవా రాయరెడ్డి, వెంకటసుబ్బయ్య, హరీష్, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలి..





**సకాలంలో గణతంత్ర వేడుకల ఏర్పాట్లను పూర్తి చేయాలి..**
**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి.**

ఏలూరు చీఫ్ బ్యూరో,జనవరి,20 పల్లె వెలుగు జాతీయ స్ఫూర్తి ప్రసూటించేలా,పండుగ వాతావరణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశమందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తో కలిసి ఈనెల 26వ తేదీన ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే గణతంత్రదినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధిత శాఖల సమన్వయంతో సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వేడుకల నిర్వహణకు నిర్దేశించిన మినిట్ టు మినిట్ అనుసరించి ఏర్పాట్లు ఉండాలన్నారు. అలాగే ప్రధాన వేదికు సంబంధించి ఏర్పాట్లు ప్రొటోకాల్ కు అనుగుణంగా రూపొందించాలన్నారు. రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనే అతి ముఖ్య అతిధులకు, విఐపిలు, ఇతర ప్రజా ప్రతినిధులకు, సాధారణ ప్రజానీకానికి, ప్రత్యేక గ్యాలరీలు, సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతాపరంగా బ్యారికేడ్, గ్రౌండ్ లెవలింగ్ భాధ్యత పోలీస్,ఆర్ అండ్ బి శాఖలు అధికారులు, ఆహ్వాన పత్రికలు, కలెక్టరేట్ విద్యుత్ దీపాలతో అలంకరణకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ స్ఫూర్తి, సమగ్రత ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై హౌసింగ్, పశు సంవర్ధకశాఖ, ఐసిడిఎస్, మెప్మా, విద్యాశాఖ, ఉద్యానశాఖ, వ్యవసాయం, మత్స్యశాఖ, ఐటిడిఏ కె.ఆర్.పురం, రీసర్వే( రెవిన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్) 10 స్టాల్స్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేదిక పుష్పాలంకరణకు అవసరమైన ఏర్పాట్లను జిల్లా ఉద్యానవన శాఖ, పిడి మెప్మా పర్యవేక్షించాలన్నారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రగతిని కనబర్చేవిధంగా ఆకర్షణీయంగా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. విద్యాశాఖ, డిఆర్డిఏ, ఉద్యానశాఖ, మత్స్యశాఖ, గిరిజన సంక్షేమం, రీసర్వే, డ్వామా, అగ్నిమాపకం, పౌర సరఫరాలుశాఖ , పోలీస్ శాఖ, వైద్యశాఖ, ఇరిగేషన్, సంబంధించిన శకటాలు ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరిచే అధికారులు, సిబ్బందికి ప్రసంసా పత్రాలు అందించేందుకు ఈనెల 23వ తేదీలోగా జిల్లా రెవిన్యూ అధికారికి ప్రతిపాధనలు సమర్పించాలన్నారు. శానిటేషన్, త్రాగునీరు ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమీషనరు పర్యవేక్షించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, వ్యవసాయశాఖ జెడి ఎస్ కె. హబీబ్ భాషా, జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎస్. రామ్మోహన్, ఎపిఎంఐపి పిడి రవికుమార్, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భానుప్రతాప్, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, ఆర్అండ్ బి ఎస్ఇ జాన్ మోషే, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె. భాస్కర్, ఎం. ముక్కంటి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు సమన్వయంతో పరిష్కరించాలి



కర్నూలు పల్లె వెలుగు కాలనీల్లో ఏర్పడే చిన్నపాటి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన వడ్డేగిరి, బుధవారపేట, ఏ.క్యాంపు, జోహరపురం ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. వివిధ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, పలు కాలనీల్లో పలు సమస్య ప్రదేశాలను కమిషనర్ పరిశీలించారు. కొండారెడ్డి బురుజు వద్ద మ్యాన్‌హోల్‌పై వెంటనే మూత పెట్టించాలని, బుధవారపేట, ఏ.క్యాంపుల్లోని ప్యాకెట్ పార్కుల్లో అభివృద్ధి పనులు, జోహరపురం నందు మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఈ మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి జనవరి 31 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు



**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, పల్లె వెలుగు...నేటి నుండి జనవరి 31 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు..కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కలెక్టర్ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లను మరియు కరపత్రాలను ఆవిష్కరించారు..ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశు పోషకులకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అంది స్తోంద న్నారు... పశువుల ఆరోగ్య పరిరక్షణ, పాల ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి ప్రభుత్వం ఉచితంగా గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గరకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన లాంటి సేవలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు..ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఇన్చార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక అధికారి డా.జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...



# అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### సిఎంఓ గ్రీవెన్స్ లను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** ...పీజీఆర్ఎస్ అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు...

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..అర్జీ లను నాణ్యంగా పరిష్కరిస్తున్నారా లేదా ఆయా శాఖల అధికారులు ఆడిట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... ఆడిట్ నిర్వహించడంలో వెనుకబడి ఉన్నారని, వంద శాతం ఆడిట్ చేయాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.. పీజీఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని ఎటు టు వ్యూ ఆప్షన్ లో అర్జీలు పెండింగ్ ఉండకూడదని, వచ్చిన అర్జీలను గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..అదే విధంగా రీ ఓపెన్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు...



సీఎంవో ఫిర్యాదుల కు సంబంధించి పెండింగ్ లో ఉండకూడదని, వేగవంతంగా దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీవో లను ఆదేశించారు.పుచ్చకాయలమాడ గ్రామ సభలో వచ్చిన అర్జీల పరిష్కారంపై నివేదిక ఇవ్వాలి. అక్టోబర్ 1వ తేదిన పుచ్చకాయలమాడ గ్రామంలో ముఖ్యంత్రి పర్యటించిన సందరరేగా వచ్చిన 176 అర్జీల పరిష్కారంపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు .. రెవెన్యూ కి సంబంధించి 58, హౌసింగ్ కి సంబంధించి 45, డిఆర్డిఎ కి సంబంధించి 28, విద్యా శాఖ కి సంబంధించి 5, వైద్య శాఖ కి సంబంధించి 5, సివిల్ సప్లైస్ కి సంబంధించి 5, వ్యవసాయ శాఖ కి సంబంధించి 2, డ్వామా కి సంబంధించి 4, పశుసంవర్ధక శాఖ కి సంబంధించి 4, ఎల్ డి ఎమ్ కి సంబంధించి 1, సాంఘిక సంక్షేమ శాఖ 1 , పంచాయతీ రాజ్ 6, ఆర్ అండ్ బి 2, ఆర్డబ్ల్యూఎస్ 2, డిపిఓ 1, దేవాదాయ శాఖ 1, ఐ అండ్ పిఆర్ 1 దరఖాస్తులు వచ్చాయని, అర్జీల పరిష్కారంపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఇన్చార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సహకార సంఘ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలని ధర్నా




**నంద్యాల ప్రతినిధి. జనవరి 20 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలోని కో-ఆపరేటివ్ సొసైటీ ఉద్యోగుల యూనియన్ (సీఐటీయు )ఆధ్వర్యంలో ఉద్యోగులకు 62 సంవత్సరాల పదవి విరమణ వయస్సు కు పెంచాలని జీవన్ నెంబర్ 36ను వెంటనే అమలు చేయాలని చట్టప్రకారం గ్రాటివిటీ చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ధర్నా కార్యక్రమానికి సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు వీరభద్రుడు అధ్యక్షత




వహించగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కె మహమ్మద్ గౌస్, సహకార ఉద్యోగులు సుబ్బారావు, అక్తర్,దస్తగిరి,ఆదినారాయణ,మునాఫ్, కిరణ్,శ్రీనివాసులు లతోపాటు 150 మందికి పైగా ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తామని చెప్పి ఏడు నెలలు కావస్తున్న వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని జీవో నెంబర్ 36 ని వెంటనే అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించాలని, 2019 లో తీసుకున్న సహకార సంఘం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న పిఆర్సి వేతనాలను వెంటనే ఇవ్వాలని, ఏ డిపార్ట్మెంట్లో లేని విధంగా జీతాలను డ్యూటీ పద్దును అమలు చేయడం సరైనది కాదని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే సహకార సంఘాల ఉద్యోగుల పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాల పెంచాలని, సహకార సంఘాల ఉద్యోగులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని,సహకార సంఘాలను ప్రైవేటీకరణ చేయాలని ఆలోచన విరమించుకోవాలని, జిల్లా ఫండ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలను సహకార సంఘం శాఖ మంత్రి అచ్చే నాయుడు కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసిన ఫలితం లేదని, వెంటనే ప్రభుత్వం పరిష్కారం చేయాలని లేకుంటే రాబోయే కాలంలో ఉద్యోగులంతా నిరవధిక ఉద్యమాలకు సిద్ధం కావాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




# ఈనెల 26 రిపబ్లిక్ డే పురస్కరించుకొని భద్రత ఏర్పాట్లు పై సమీక్ష





**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 20 పల్లె వెలుగు**

గణతంత్ర దినోత్సవం సందరరేగా భద్రతా ఏర్పాట్లపై ముఖ్య అధికారులతో నిర్వహించిన సమీక్షలో నగర పోలీస్ కమీషనర్ఎస్.వి.రాజ శేఖర బాబు పాల్గొన్నారు గణతంత్ర దినోత్సవం పురస్కరిం చుకొని ఈనెల 26న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగబోతున్న గణతంత్ర వేడుకల భద్రత ఏర్పాట్లను గురించి సోమవారం ఎన్.టి.ఆర్. జిల్లా లినగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు జిల్లా కలెక్టర్ శ్రీ జి.లక్ష్మి షా ఆధ్వర్యంలో పోలీసు అధికారులు మరియు జిల్లా అధికారులతో ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం నందు ఆయా శాఖల అధికారులు చేయు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... గణతంత్ర వేడుకలలో పాల్గొనడానికి రాష్ట్ర గవర్నర్ ముఖ్యమంత్రి మినిస్టర్లు మరియు వి.వి.ఐ.పి.లు/వి.ఐ.పి.లు మరియు ప్రజలు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంకు విచ్చేస్తారు. ఈ నేపధ్యంలో స్టేడియం పరిసర ప్రాంతాలలో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని చేయు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్ల గురించి, వేడుకల్లో కంటిజెన్సీ బ ృందాలు కవాతు ఏర్పాట్ల గురించి, ట్రాఫిక్ ఏర్పాట్ల గురించి కూలకుషంగా చర్చించడం జరిగింది. స్టేడియం నందు మరియు పరిసర ప్రాంతాలలో భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులుకు ఆదేశాలు జారి చేసారు. ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం మరియు పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లపై మరియు ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మి షా ఐ.ఏ.ఎస్. డి.ఐ.జి. ఐ.ఎస్.డబ్ల్యూ కె.ఆరిఫ్ హాఫీజ్ డి.సి.పి. గౌతమీ షాలి ఎస్.వి.డి.ప్రసాద్ , ఏ.డి.సి.టూ గవర్నర్ ఎన్.వి. రామాంజనేయులు, సబ్ కలెక్టర్ కె.చైతన్య మునిసిపల్ అడిషనల్ కమీషనర్ డి.చంద్ర శేఖర్ , ఏ.డి.సి.పి.లు ఎ.వి.ఎల్.ప్రసన్న కుమార్ కె.కోటేశ్వర రావు కే.డి.ఎం.వి.ఆర్.ప్రసాద్ , ఎస్.వి.రమణ ఏ.సి.పి.లు, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపిఎం ను సీసీని తక్షణమే విధుల నుండి తొలగించాలి సిఐటియు.

**బేతంచెర్ల జనవరి 20 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం రంగాపురం గ్రామ వివోఏ లక్ష్మీదేవి ఆత్మహత్య యత్నానికి కారకులైన ఎపిఎం,సీసిని తక్షణమే సస్పెండ్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా సిఐటియు నాయకులు వై ఎల్లయ్య, డివైఎఫ్ఐ నాయకులు మధు శేఖరు లు మాట్లాడుతూ 14మంది వివోఏలను, ఎటువంటి గ్రామ సభ నిర్వహించకుండా సొంతంగా,రాజకీయ నాయకుల ప్రలోభం తోనే,ఏపిఎం, సిసి సొంత నిర?యాలతో తొలగించారని వారు తెలిపారు. అలాగే ఏపిఎం,సిసి లు రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ, అధికారులు వ్యవహరిస్తున్నారని వారన్నారు. అధికారులు ఉండేది ప్రజలకు సేవ చేయడానికే గానీ, రాజకీయ నాయకులకు ఊడిగం చేయడానికి కాదని వారు అన్నారు. రంగాపురం లక్ష్మీదేవి సూసైడ్ కు కారణమైన ఏపిఎం, సిసి లను వెంటనే అరెస్ట్ చేయాలని, అదే విధంగా వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.14 మంది వివోఏలను తొలగించడానికి కారనమైన ఏపీఎం సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఏపీఎం తీరుపై నిరసిస్తూ, నినాదాలు చేయడంతో,అక్కడ ఉండేటువంటి అధికారులు వచ్చి ఎంపీడీవో ద ృష్టికి తీసుకెళ్తామని, నివేదిక తయారు చేసి అధికారులకు పంపిస్తామని,సర్ది చెప్పడంతో సిఐటియు నాయకులు నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు. ఏపీఎం, సీసీలపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో %ఔవశ్రీఎఱఅస్త్ర% నాయకులు సంజీవ, మద్దిలేటి స్వామి, శ్రీనివాసులు, హరి ప్రసాద్, మధు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 120 ఫిర్యాదులు







### -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం

**నంద్యాల ప్రతినిధి. జనవరి 20 . పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదిదారుల నుంచి 120 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందరరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

## ఏపీలో 27 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ...

ఏపీలో భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగింది. రాష్ట్రంలో ఒకేసారి 27 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేశారు. వీరిలో కొందరిని ప్రస్తుతం వారు ఉన్న పోస్టులోనే తిరిగి కొనసాగిస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సీఎస్ పరిపాలనా ఉత్తర్వులు జారీ చేశారు.

1. అడిషనల్ డీజీపీ (గ్రేహౌండ్స్, ఆక్టోపస్) రాజీవ్ కుమార్ మీనాను రాష్ట్ర పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు చైర్మన్ గా బదిలీ చేశారు. 2. ఎన్.మధుసూదనరెడ్డిని అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్)గా బదిలీ చేశారు.

3. లా అండ్ ఆర్డర్ ఐజీగా ఉన్న సీహెచ్.శ్రీకాంత్ ను ఐజీ (ఆపరేషన్స్)గా నియమించారు. అంతేకాదు, టెక్నికల్ సర్వీసెసస్ ఐజీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు.

4. ఆర్.జయలక్ష్మిని ఏసీబీ ఐజీ/డైరెక్టర్ గా నియమించారు.

5. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఐజీ జి.పాలరాజును ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్ గా నియమించారు.

6. ఏపీఎస్పీ బెటాలియన్ల ఐజీగా బి.రాజకుమారిని నియమించారు.

7. ప్రస్తుతం కాకినాడ ఎస్పీగా ఉన్న విక్రాంత్ పాటిల్ ను కర్నూలు జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు.

8. తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్ రాజును నియమించారు.

9. సీఐడీ ఎస్పీగా శ్రీధర్ ను నియమించారు.

10. సీఐడీ, ఎస్ సీఆర్ బీ ఎస్పీగా పరమేశ్వర్ రెడ్డిని నియమించారు.

11. ఎల్.సుబ్బరాయుడిని తిరుపతి ఎర్రచందనం యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్ ఎస్పీగా నియమించారు.

12. ఇంటెలిజెన్స్ డీఐజీ ఫకీరప్ప కాగినెల్లిని ఏపీఎస్పీ బెటాలియన్స్ డీఐజీగా బదిలీ చేశారు.

# నంద్యాల పట్టణఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక





### -నంద్యాల పట్టణ ఏఐవైఎఫ్ నూతన కమిటీని ప్రకటించిన ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాముడు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 20 . పల్లె వెలుగు**):నంద్యాల పట్టణఏఐవైఎఫ్ అధ్యక్షులుగా రవికుమార్ కార్యదర్శిగా విషు?, ఉపాధ్యక్షులుగా బాబు,సహాయ కార్యదర్శులుగా శివ,5గురిలతో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.సిపిఐ పార్టీ నంద్యాల పట్టణకార్యదర్శి కే ప్రసాద్,ఈ సందరరేగా ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 6 నుండి 9 వరకు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గ్రామ మండల నియోజకవర్గ జిల్లా మహాసభ నిర్వహణలో భాగంగా నంద్యాల పట్టణఏఐవైఎఫ్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు శ్రీకాకుళం జిల్లాలో జరగబోయేటువంటి ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రంలో నెలకొన్నటువంటి నిరుద్యోగ సమస్యల పైన ఖాళీగా ఉన్నటువంటి అన్ని రంగాల్లో పోస్టులను భర్తీ అంశం పైన నిరుద్యోగులకు నిరుద్యోగ భ ృతి 5000 ఇవ్వాలని అంశం పైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య వైద్యం ఉపాధి అంశాలను ప్రధానం చేసి ఈ అంశాల పైన కూటమి ప్రభుత్వం ద ృష్టి సాధించాలని నాలుగు రోజులపాటు శ్రీకాకుళంలో జరగబోయేటువంటి ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల్లో చర్చించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో నాయకులు శివ,మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కలాం కుటుంబానికి నంద్యాల ఇన్సాఫ్ కమిటీ చేయూత

**-మంత్రి కలాం కుటుంబాన్ని ఆదుకోవాలి**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 20 . పల్లె వెలుగు** నంద్యాల పట్టణం సలీం నగర్ చెందిన ఇన్సాఫ్ నాయకుడు ఆటో కార్మికుడు అయిన ఎస్.కలాం అనారోగ్య కారణాలవల్ల అకస్మికంగా మరణించడం జరిగిందని వారి కుటుంబానికి నంద్యాల శాసనసభ్యులు రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదుకోవాలని.నంద్యాల ఇన్సాఫ్ కమిటీ నాయకత్వం కొంత నగదు రూపంలో చేయూతనిచ్చినట్టు ఇన్సా ప్ రాష్ట్ర సమితి సభ్యులు జిలాని భాష. ఏఐటియుసి. పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమిని శ్రీనివాసులు. డి. శ్రీనివాసులు.ఇన్సా ప్ నంద్యాల కన్వీనర్ ఎస్ కలాం భాష. అందజేశారు.ఈ సందరరేగా పై నాయకులు మాట్లాడుతూ

నంద్యాల పట్టణంలో వేలాది మంది నిరుపేద ప్రజలు పనులు దొరక్క ఆటో కార్మికులు గా మారారని వారిలో ఎక్కువ శాతం ఎస్సీ, ఎస్టీ బీసీలు మైనార్టీలు ఉన్నారని వారికి అనారోగ్యం ఏర్పడితే కార్పెట్ హాస్పిటల్లో చూపించుకోడానికి పోతే వారి కష్టాన్ని తగ్గ డబ్బులు కూడా సరిపోవని ప్రభుత్వాలు అనేక కార్మికు చట్టాలు వచ్చిన హామీలు ఇచ్చినా గాని అమలు మాత్రం ఏమాత్రం కార్మికులకు కావడం లేదని అనారోగ్యంగా మరణించిన ఆటో కార్మికులు గాని మైనార్టీలకు గాని ఇతర సామాజిక వర్గాల గాని ఆపద వచ్చినప్పుడు ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం తేవాలని అలాగే రాష్ట్ర మైనార్టీ మంత్రివర్యులు ఎన్ఎండి ఫారుక్ మైనార్టీ ఆటో కార్మికుడు.కలాం కుటుంబానికి చేయూత నిచ్చేందుకు ముందుకు రావాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు సుబ్బరాయుడు. ఇన్సాఫ్ నాయకులు మహ్మదాలి. ఫక్రుద్దీన్. మా భాషా తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం...





### కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ . ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 78 ఫిర్యాదులు . వృద్ధుల వద్దకు వెళ్ళి ఫిర్యాదులు స్వీకరించి భరోసా కల్పించిన ...జిల్లా ఎస్పీ.

**కర్నూలు పల్లె వెలుగు** .ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.

కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 78 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) కర్నూలు కు చెందిన హసీనా బేగం, మహబూబ్ భాషా కలిసి కర్నూలులోని , మద్దూర్ నగర్ లో జాబ్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నారు. బెంగుళూరు లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని రూ. 1 లక్ష 80 వేలు తీసుకొని మోసం చేశారని కర్నూలు , ఎల్బీఎస్ నగర్ కు చెందిన వీర అరుణ్ కుమార్ ఫిర్యాదు చేశారు.

2) 30 గొర్రెలు దొంగతనం చేసిన బాలు, నాగరాజు, దుబ్బ రామక ృష?ల పై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని సి.బెలగల్ మండలం, పోలుకల్లు గ్రామానికి చెందిన పలుదొడ్డి జమ్మన్న ఫిర్యాదు చేశారు.

3) కుమారుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు, సోమిశెట్టి నగర్ కు చెందిన రామయ్య ఫిర్యాదు చేశారు.

4) మా కుమార్తె చనిపోయింది. ఇద్దరు కుమార్తెలకు ఆస్తి ఇవ్వకుండా నా అల్లుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కొత్తపల్లి మండలం, నందికుంటగ్రామం కు చెందిన జి. వెంకటలక్షమమ్మ ఫిర్యాదు చేశారు.

5) నాకు తెలియకుండానే నా పేరు మీద రూ. 1 లక్ష గొర్రెల లోన్ తీసుకొని బ్యాంకులో పని చేసే చంద్ర, చాంథ్ భాషా లు కలిసి మోసం చేశారని దేవనకొండ మండలం, బండగట్టు గ్రామానికి చెందిన అరుణమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధరరేగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

## సర్వేకు రైతులు సహకరించాలి.



**కొత్తపల్లి: జనవరి 20 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ రీసర్వేకు ప్రతి రైతు సహకరించాలని డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, మండల సర్వేయర్ అనూషరాణి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోకవరం పంచాయతీ పరిధిలోని మజారా గ్రామమైన బట్టువారిపల్లె గ్రామ పొలాల్లో భూ రీ సర్వే పనులను ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం ప్రతి మండలంలో ఓ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసుకొని అందులో రీ సర్వేను చేస్తుందన్నారు. అందులో భాగంగానే బట్టువారి పల్లె గ్రామం పొలాల్లో రీసర్వేను ప్రారంభించామన్నారు. ఈ సర్వేకు సహకరించాలని పొలం కలిగిన ప్రతి రైతుకు నోటీసులు పంపిణీ చేశామన్నారు. ఈ ప్రాజెక్టును రెవెన్యూ సిబ్బంది నాలుగునెలలో పూర్తిచేసి నివేదికలు ఉన్నాతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. గ్రామానికి చెందిన 10042 ఎకరాలను రీ సర్వేచేస్తున్నామన్నారు. ఈ సర్వే అనంతరం ప్రభుత్వభూమి, రెవెన్యూ భూములు ఎంత మేరకు ఉన్నాయన్న విషయాలను వెల్లడిచేస్తామన్నారు.కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులు, ఆయా గ్రామాల సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.



# 10 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.






### కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 248 మంది అభ్యర్ధులు ఎంపిక.

**కర్నూలు పల్లె వెలుగు** ....పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ఱూఱూ% రెండవ బెటాలియన్ లో 10 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

ఈ దేహదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 600 మంది అభ్యర్దులను పిలిచారు. 362 మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీవంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

1600 మీటర్ల పరుగు పరీక్షలో 283 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

100 మీటర్ల పరుగు పరీక్షలో 151 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

లాంగ్ జంప్ లో 238 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 10 వ రోజు 248 మంది అభ్యర్దులు అర్హత సాధించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



### కొలనుభారతిలో నేడు అంగళ్ల బహిరంగ వేళం

**కొత్తపల్లి: జనవరి 20 పల్లె వెలుగు** మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కొలనుభారతి దేవి ఆలయ ప్రాంగణంలో అంగళ్లను నిర్వహించుకొనేందుకు మంగళవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సోమవారం ఆలయ ఈఓ రామలింగారెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటనాయుడులు తెలిపారు. కొలనుభారతి క్షేత్రంలో మంగళవారం ఉదయం 10 గంటలకు వివిధ రకాల దుకాణాల నిర్వహకోసం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అమ్మవారి ఆలయ ప్రాంగంలో ఏడాది కాలం పాటు దుకాణాలు ఏర్పాటు చేసుకొనేందుకు ఈ వేలం నిర్వహిస్తున్నామనితెలిపారు. ఇందులో హెూటళ్లు, గాజుల, బొమ్మల అంగళు ్ల, కూల్డ్రింక్స్, ఐస్క్రీమ్, బెల్లం చెరుకులు, కలింగర పండ్లు పెట్టుకొనుటతోపాటు అమ్మవారి ఫోటోలు అమ్ముకొనుటకు బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొనే పాటాదారులు రూ.2వేలు డిపాజిట్లు చెల్లించాలని పేర్కొన్నారు. పాట పూర్తి అయిన వెంటనే పాటాదారుడు పూర్తి మొత్తంను చెల్లించాలని వివరించారు. ఈ వేలంపాటలో హిందూ మతస్థులు తప్ప వేరే మతస్థులు పాల్గొనకూడదని చెప్పారు.

# సమాజంలో అందరికి జీత కాల అభ్యసనం యొక్క అవగాహన కలిగి ఉండాలి.

## - జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్

**కడప చీఫ్ బ్యూరో జనవరి,20:- పల్లె వెలుగు** సమాజంలో అందరికి జీత కాల అభ్యసనం యొక్క అవగాహన కలిగి ఉండాలని ప్రయోజనం పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు.

సోమవారం కలెక్టరేట్ లోని సభాభవనంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం స్టిక్కర్ క్యాలెండర్, వాచకము, మార్గదర్శిని, అటెండెన్స్ రిజిస్టర్ లను జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ ఆవిష్కరించడం జరిగినది. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ మాట్లాడుతూ చిన్న తనంలో బడి చదువుకు నోచుకోని 15 ఏళ్ళు దాటిన వారికి చదవడం, రాయడం (క్రియాత్మక అక్షరాస్యత), ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలను నేర్పించి, వారు మెరుగైన జీవన ప్రమాణాలను సాధించేలా చేయడమే " ఉల్లాస్ " కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు. (1) ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా పరిజ్ఞానం (2) జీవన నైపుణ్యాలు (క్రిటికల్ లైఫ్ స్కిల్స్) (3) వృత్తి నైపుణ్యాలు (4) ప్రాథమిక విద్య (5) నిరంతర విద్య, 5 లక్ష్యాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,వయోజన విద్య డిడి ఎం. వెంకట సుబ్బారెడ్డి పశుసంవర్ధక శాఖ జెడి శారదమ్మ, డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్, సీఈవో ఓబులమ్మ, పాల్గొన్నారు.



## బిసి కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి.



**రుద్రవరం ప్రతినిధి జనవరి 20 పల్లె వెలుగు** బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకునేందుకు బీసీ అన్ని వర్గాలు చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకం కింద బ్యాంకు లింకు స్కీం ద్వారా రుణాల కొరకు లబ్ధిదారులు ఓబి ఎంఎంఎస్, యాప్ లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి అర్హత 21 నుంచి 60 సంవత్సరాల లోపు వారు దారిద్ర రేఖకు దిగువన ఉండి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు. రుణాలు 1 స్లాబ్ కింద రూ 2 లక్షలు స్లాప్, 2 కింద రూ 3 లక్షలు, స్లాబ్ 3, కింద రూ 5 రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున లబ్ధిదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## తెలుగు నాడు విద్యుత్ సంఘంలో చేరినబేతంచెర్ల విద్యుత్ కార్మికులు.



**బేతంచెర్ల జనవరి 20 పల్లె వెలుగు** సోమవారం బేతంచెర్ల సబ్ డివిజన్ పరిధిలో, తెలుగు నాడు విద్యుత్ సంఘం డోన్ డివిజన్ ప్రెసిడెంట్ రవీంద్ర వరప్రసాద్ మరియు సెక్రటరి నాగ చంద్రుడు ఆధ్వర్యంలో, బేతంచెర్ల సబ్ డివిజన్ లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులు, మరియు కాంట్రాక్ట్ కార్మికులు, తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘంలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు నాడు డివిజన్ అధ్యక్షులు రవి మాట్లాడుతూ తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం, విద్యుత్ కార్మికుల పక్షాన నిలబడుతూ, వారి సమస్యలపై అధ్యయనం చేస్తూ,వారికి ఎటువంటి సమస్యలు వచ్చినచో మన యూనియన్ ముందుండి వారి సమస్యలకు పరిష్కారం చేస్తాదని తెలియజేశారు సోమవారం యూనియన్లో చేరిన విద్యుత్ కార్మికులను ఉద్దేశించి చెప్పడం జరిగింది.అలాగే వారి సమస్యలు కూడా తెలుసుకోవడం జరుగు తుందన్నారు. వీటిలో ముఖ్యంగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులైనటువంటి ఆపరేటర్స్ మరియు పోల్ టు పోల్ కార్మికులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లకు సంబంధించిన సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం జరిగింది, ఈరోజు యూనియన్ లో చేరిన వారు లైన్మెన్లు మస్తాన్, కృష?మూర్తి, ఏ.ఎల్.ఎం రాముడు, పోల్ టు పోల్ కార్మికులు సుబ్బయ్య, మల్లేశు, సోమన్న, ఆపరేటర్స్ పి ఎల్ సోమన్న, శ్రావణ్ కుమార్ రెడ్డి యూనియన్ లో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మధు, లైన్మెన్ కృషా?రెడ్డి, ఈసీ నెంబర్ చంద్రశేఖర్ గౌడ్, సూర్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూమి సర్వే పనులను ప్రారంభించిన సర్పంచ్



**పాములపాడు జనవరి 20 పల్లె వెలుగు** మండలంలో భూమి యొక్క టీ సర్వే పనులను పాములపాడు గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ సోమవారం ప్రారంభించారు మండలంలో భూ సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ రీ సర్వే పనులను డిటి సుప్రియ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందరరేగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూమి యొక్క రీసర్వే పనులను చేపడుతున్నదని అందులో భాగంగానే మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా కమ్మలపల్లె గ్రామ యొక్క భూ సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు రైతులు తమ సమస్యలను రెవెన్యూ అధికారుల తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మండల సర్వే భాస్కర్ డిటి సుప్రియ వీఆర్వోలు వీఆర్ఏలు రెవిన్యూ సిబ్బంది మరియు పాములపాడు సర్పంచ్ భాగ్యమ్మ మండల టిడిపి నాయకులు మల్లికార్జున పాపిరెడ్డి జలీల్ భాషా వెంకటరమణ మద్దిలేటి రైతులు పాల్గొన్నారు

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**కొత్తపల్లి: జనవరి 20పల్లె వెలుగు** ప్రభుత్వం ఈనెల 20 నుంచి 30 వరకు రాష్టంలోని అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల డివిజన్ పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆత్మకూర్ డాక్టర్ అరుణ లు రైతులకు సూచించారు. వారు సోమవారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో పశు వైద్యులు డాక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాలలో గరకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స చేసి ప్రతి సంవత్సరం ఒక లేగదూడ అనే కార్యక్రమంతో చికిత్స చేస్తామన్నారు. అన్ని అన్ని రకాల పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేస్తామన్నారు. లేగదూడలలో ఉండే నట్టల నివారణ చర్యలకు కొరకు చేపడతామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితో పాటు పశు బీమా మినీ గోకులాలు, పశుగ్రాసం కు సంబంధించి ఆసక్తి ఉన్న రైతులకు అవగాహన కల్పించామన్నారు. పశు సంచార వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం దుద్యాల పశు వైద్యశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు సంచార వాహనం వైద్యులు డాక్టర్ మహమ్మద్ ఇరాన్, డాక్టర్ ఇలియాజ్ పశు వైద్య సహాయకులు బాలు, అయ్యమ్మ,మధుకుమార్ గ్రామ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి, మరియు రైతులు పాల్గొన్నారు



## ఆశాజనకంగా జొన్న...

### పంటల నమోదు సూపర్ చెక్కు పర్యవేక్షణ ఏఓ పవన్ కుమార్...



**వెలుగోడు జనవరి 20 పల్లె వెలుగు** వెలుగోడు మండలం రేగడగూడూరు గ్రామం నందు రబిలో పంట నమోదు చేసిన క్షేత్రాలు సూపర్ చెక్ మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ పంట నమోదు చేసుకోవడానికి ఫిబ్రవరి 25వ తారీకు ఆఖరి, రైతులందరూ తప్పక పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. రేగడగూడూరు నందు సాగుచేసిన జొన్న పంటను పరిశీలించి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని, మినుము,శనగ లో తెల్లవారుజామున ఉషో?గ్రతలు తక్కువగా ఉన్నందువల్ల చలి మంచుకు ఫైరు దెబ్బ తినే అవకాశం ఉన్నందున రైతులు నీటి తడులు పది రోజుల వ్యవధిలో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మి ప్రసన్న పలువూరు రైతులు పాల్గొన్నారు.

**ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులు ప్రదర్శన..**

వెలుగోడు మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులు స్టాల్ ను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి మరియు ఇతర మండల స్థాయి అధికారులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రకృతి సేద్యంతో పండించిన ఆకుకూరలు కూరగాయలు మండలంలోని గుంత కందాల వెలుగోడు బోయరేవుల గ్రామాల్లో అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీరెకాలిక రుగ్మత్తులు ఆరోగ్య సమస్యలు ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తుల ద్వారా తగ్గుతాయని తెలిపారు.



## వైద్యశాలకు అత్యాధునిక వైద్య పరికరాలు అందజేత

**కొత్తపల్లి: జనవరి 20పల్లె వెలుగు** మండలంలోని గోకవరం ప్రాథమి ఆరోగ్య కేంద్రానికి భారతీయ స్టేట్ బ్యాంకు వారి సహకారంతో హైదరాబాద్ అవేర్ గ్రూప్స్ తమ వంతు సహకారంగా వైద్యశాలకు అత్యాధునిక వైద్యపరికరాలు సోమవారం అందజేశారు. వైద్యశాలకు అవసరమైన హైడ్రాలిక్ బెడ్ కాట్, స్ట్రక్చర్, ఆపరేషన్ టేబుల్, వాటర్ ప్యూరిఫైయర్ వంటి తదితర వైద్య పరికరాలను అవేర్ గ్రూప్స్ చైర్మన్ మాధవన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ వరుణ్న్ వైద్యులు విజయేంద్ర, జూబేధాలకు అందించారు. వైద్యశాలకు అత్యాధునిక వైద్యపరికరాలను ఎస్బిఐ వారి సహకారంతో అందించడం అభినందనీయమని వైద్యులు కొనియాడారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



## రహదారి భద్రత పై వాహదారులకు అవగాహన కార్యక్రమం

**జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి.**

**కర్నూలు పల్లె వెలుగు** ....కర్నూలు జిల్లా కర్నూల్ మండలం బి తాండ్రపాడు లోని క్రెడో స్కూల్ లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శాంత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రెడో స్కూల్లో రోడ్డు భద్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ఐ బి డ్రైవర్లు %ఁ% అటెండర్లు, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. పిల్లల బస్సు భద్రత, డ్రైవర్ల క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులను ఇంటి నుండి పాఠశాలకు మరియు పాఠశాల నుండి నివాసానికి తీసుకెళ్లడానికి మరియు భద్రతను గూర్చి సూచనలు తెలియజేశారు. ఈ సందరరేగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్ నాగరాజా నాయక్, ఎం వి సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వాహనదారులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యం చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర? అవగాహన కల్పించరు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు, మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు, వాహనదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణించరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్. నాగరాజ నాయక్, ఎం.వి.సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి. బాబు కిషోర్, ఎన్. గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్లు చలపతి, వి. విజయ భాస్కర్, మరియు హెూమ్ గార్డ్లు. డైరెక్టర్ ఎస్.బి.కార్తీక్ కుమార్, స్కూల్ ఇంచార్జ్. కె. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# భారతి మిస్సింగ్ కేసును చేధించాలని కుల, ప్రజా, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ఐక్య వేదిక డిమాండ్.




**కర్నూలు పల్లె వెలుగు** ..కల్లూరు మండలం నాయకుల్లు గ్రామంలో జనవరి 1వ తేదీన భారతి శ్రీలక్ష్మి మిస్సింగ్ కేసును విచారించడంలో పోలీసుల నిర్లక్ష్య ధోరణి నశించాలని, మిస్సింగ్ కేసు విచారణకు ప్రత్యేక దర్యాప్తు బ ృందాన్ని ఏర్పాటు చేయాలని నేడు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ...

కల్లూరు మండలం నాయకుల్లు గ్రామంలో జనవరి 1వ తేదీన ఉదయం 11 గంటల సమయం నుండి వివాహిత మహిళ భారతి ఏ శ్రీలక్ష్మి కనిపించకుండా కనిపించడం లేదు. భారతి కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నది అని పోలీసులు చెబుతున్నారు. కానీ కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న భారతి శవాన్ని గానీ మరి ఇతర ఏలాంటి ఆధారాలు గాని పోలీసులు సేకరించలేదు. ఉలిందకొండ పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ బాధితుల స్టేట్మెంట్ గాని ప్రజాసంఘాల సూచనలను గాని పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తూ నిర్లక్ష్యంగా విచారణ కొనసాగిస్తూ కేసును నీరు గారిచే ప్రయత్నం చేస్తున్నారు. బాధితలు, గ్రామస్థులు ప్రజాసంఘాల ప్రతినిధులు అందరి ప్రధానమైన ఆరోపణజనవరి ఒకటో తేదీ నుండి కనిపించకుండా పోయిన భారతి తల్లిదండ్రులు అనగా బాధితులు ఈ రోజు వరకు ఉలిందకొండ పోలీసు స్టేషన్ దగ్గర ఉన్నా వారికి సరైన సమాధానం పోలీసు అధికారులు ఇవ్వడం లేదు. పైగా నాయకుల్లు గ్రామంలోని కొంతమంది గతంలో జరిగిన పలు నేరాలల్లో పాల్గొన్నారని, రాజకీయ పలుకుబడితో ఆ నేరాలపై ఏలాంటి విచారణలు జరగలేదన్నది వాస్తవం. ఈరోజు జరిగిన భారతి మిస్సింగ్ కేసు కూడా రాజకీయ పలుకుబడివల్ల విచారణ జరపడంలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. కేసు విచారణను నిష్పక్షపాతంగా జరపకుండా నిందితులను కాపాడే ధోరణిలో పోలీసు అధికారులు వ్యవహరిస్తున్నారు. గ్రామంలో గుప్త నిధులకోసం తవ్వకాలు జరిగినా, మహిళలపై లైంగిక దాడులు జరిగినా పోలీసులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ నేరాలను అరికట్టడంలో విఫలమయ్యారు. కావున భారతి అద ృశ్య కేసును మహిళా పోలీసు ఉన్నతాధికారితో విచారణ జరిపించి వాస్తవాలు బహిర్గతం చేయాలని తమరిని సవినయంగా కోరుచున్నాము. నాయకల్లు గ్రామంలో కొంతమందికి వున్న రాజకీయ పలుకుబడివల్ల విచారణకు నోచుకోని పలు నేరాల కేసులు.

1. ఉలిందకొండ పెట్రోల్ బంకులో దోపిడీ చేసి అందులో పనిచేస్తున్న అబ్బాయిని చంపిన సంఘటన.
2. తెలంగాణ రాష్ట్రం ఉండవల్లి మండలం కంచుపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే శిఖామణి అల్లుడిని చంపిన సంఘటన.
3. వెల్దుర్తి మండలం అల్లుగుండు దగ్గర బస్సు దోపిడీ చేసిన సంఘటన, సంఘటనను చూసిన ప్రత్యక్ష సాక్షిని నరికి చంపిన సంఘటన.
4. కిరాయి తీసుకొని చిందుకూరు శివరామిరెడ్డిని చంపిన సంఘటన.
5. నాయకల్లు దళితుడైన సుంకన్నను కొట్టి చంపిన సంఘటన.
6. డోన్, బేతంచర్ల మండలాలలో పొలాల్లో మోటార్ల దొంగతనాలు చేసిన సంఘటన. మరియు నాయకల్లు గ్రామంలో గుప్త నిధుల కోసం జరిపిన తవ్వకాల కేసులు.

ఈ కార్యక్రమంలో పట్నం రాజేశ్వరి,శేషఫణి,ఎరుకల రాజు,నంది విజయలక్ష్మి, కె జయన్న,క్రాంతి కుమార్, యం.అశోక్ కుమార్,తాటికొండ కుళ్ళయప్ప,నక్కలమిట్ట శ్రీనివాసులు,కైలాష్ నాయక్,భారత్ కుమార్ ఆచారి,పగడాల ఆనంద్ బాబు,ఇక్బాల్, జె వి క ృష?య్య, వెంకటేష్,కిరణ్,భాస్కర్,భారతమ్మ,పాలెం రాధ,సుంకమ్మ,ఎలిషమ్మ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ఎస్ను సద్వినియోగం చేసుకోండి,

**కొత్తపల్లి: జనవరి 20 పల్లె వెలుగు** ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అమలు చేస్తున్న పీజేఆర్ఎస్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఉమారాణి అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు ప్రజాసమస్యల పరిష్కార వేధిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర రేగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలు ఉంటే ప్రజలు అధికారుల ద ృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఇందులో భాగంగానే భూమి సర్వేకోసం 4, మరణ, పుట్టినరోజు ద ృవీకరణ పత్రాలకోసం 2, భూమి ఆన్లైన్ కోసం 1నుంచి వినతులు అందాయని చెప్పారు. వెంటనే వాటిని పరిష్కరించాలని సంబధిత అధికారులను అదేశించామన్నారు.

# డ్రోన్ కెమెరాపై అవగాహన కల్పిస్తున్న ఎస్ ఐ తిరుపాలు

## బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఎస్ ఐ పూజారి తిరుపాలు



**నందికొట్కూరు జనవరి 20,20 పల్లె వెలుగు** బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాలతో నిఘా పెంచామని బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ పూజారి తిరుపాలు తెలిపారు. సోమవారం నంద్యాల జిల్లా ఎస్పీ శఅధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ మరియు నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం ల సూచనలతో బ్రాహ్మణకొట్కూరు గ్రామ శివారులలో నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టిందని అన్నారు. శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఇప్పటికే డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశామన్నారు. ఘటనా స్థలాలకు వెళ్లకుండా ఉన్నచోటు నుంచే నేరాలను గుర్తిస్తున్నామన్నారు. బ్రాహ్మణకొట్కూరు బస్టాండ్ లో మీటింగ్ కండక్ట్ చేసి, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పైన మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



# ఫిర్యాదులు పునరావృతం కాకూడదు




## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సమస్యల వెల్లువ

**కర్నూలు పల్లె వెలుగు** ప్రతి సోమవారం నగరపాలకలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులు పునరావ ృతం కాకూడదని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి 18 అర్జీలు వచ్చాయి. సమస్యలు విన్నా కమిషనర్, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష?, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆరోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..** 1. రాధా, రేణుక కాలనీల్లో మురుగు కాలువ నిర్మించాలని స్థానికులు శ్రావణ్ కుమార్, మహేష్, తదితరులు విన్నవించారు.

2. మామిదాలపాడు నెహ్రూ నగర్ నందు నూతన నిర్మించిన కల్వర్టు వద్ద మురుగునీరు ప్రవాహ సమస్యల పరిష్కరించాలని సి.హెచ్. ప్రదీప్ కోరారు.

3. పెద్దపాడు సమీపంలోని అపూర్వ శిల్పారామం కాలనీ వైపునకు వెళ్ళే రహదారి అసంపూర్తిగా ఉందని, వాటిని పూర్తి చేయాలని స్థానికులు జయరాజు, గోపాల్ కోరారు.

4. సంతోష్ నగర్ పార్కులో అభివ ృద్ధి పనులు చేపట్టాలని కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, రంగయ్య తదితరులు కోరారు.

5. అశోక్ నగర్, శ్రీ క్రిష? కాలనీ పార్కులో మోటార్ మరమ్మత్తు చేపట్టాలని, నడకబాట నిర్మించాలని స్థానికులు జి.ఏ. క్రిష?మూర్తి కోరారు.

6. చెక్పోస్ట్ నుండి జోహరపురం వెళ్ళు మార్గంలో చంద్రశేఖర్ నగర్ వద్ద వేసిన తాగునీటి పైప్లైన్ను ప్రధాన పైప్లైన్కి అనుసంధానం చేయాలని స్థానికులు రామక్రిష?, బి.సుశీలమ్మ, సూర్య ప్రకాష్ కోరారు.

# ప్రజల నుండి వచ్చే వినతులు త్వరితగతిన పరిష్కరించండి.




## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 20 పల్లె వెలుగు**

ప్రజల నుండి వచ్చే వినతులు సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 10 మంది, మరో 40 మంది వినతులు ద్వారా సమస్యలను విన్నవించారని కమిషనర్ తెలిపారు. ఇందులో ముఖ్యంగా ఆకుతోట వీధిలో మురుగు కాలువలు శుభ్రం చేయాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, కోటకొమ్మల వీధిలో సెట్ బాక్ లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు, చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయ నగర్ లో కుక్కల సమస్య పరిష్కరించాలని, భవాని నగర్ లో యుడిఎస్ సమస్య పరిష్కరించాలని, సాయి విషు? లే ఔట్ నందు కాలువలు నిర్మించాలని, రవీంద్ర నగర్ నందు రోడ్లు, మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని ప్రజలు వినతులు సమర్పించారని తెలిపారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరిక ృష?, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి.ఈ. లు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరు మండలం లో టిడిపి నాయకుల దౌర్జన్యాలను ఆపండి

## పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కర్నూలు పల్లె వెలుగు** కల్లూరు మండలంలో టిడిపి నాయకుల దౌర్జన్యాలను ఆపాలని సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ ని కలిసిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కలిసి కల్లూరు మండలం లో నీ బస్తీపాడు గ్రామంలో కే.రామ్మోహన్ రెడ్డి 20 సంవత్సరాలుగా "చౌక (రెషన్) దుకాణం" (పౌర సరఫరాల సంస్థ)నకు డీలర్ గా పని చేస్తున్నారు.. ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక టీడీపీ నాయకులు దౌర్జన్యంగా రేషన్ డీలర్లను తొలగించడానికి అక్రమ కుట్రలు చేస్తున్నారనీ ఆయన అన్నారు. డీలర్ కే.రామ్మోహన్ రెడ్డి కి పంచనామలో ఆవాస్తవిక సరుకుల తేడాను పొందుపరిచి షోకాజ్ నోటీసులు జారీ చేసి వీరిపై దౌర్జన్యం చేశారు.. అనంతరం అందరి సమక్షంలో వీ.ఆర్.ఓ. సరుకులు స్వాధీనం చేసుకొనుటకు సరి చూస్తుండగా డీలర్ మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పై టిడిపి నాయకులు దాడి చేశారు.. విషయం తెలుసుకున్న నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ ని కలిసి వారి పై తగు చర్యలు తీసుకోవాలి అని అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు...

# ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి





## -పిజిఆర్ఎస్ కు 152 దరఖాస్తులు
## -దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే రావాలి
## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో . జనవరి 20 .పల్లె వెలుగు**):ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలపై ప్రత్యేక ద ృష్టి పెట్టి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక ద ృష్టి సారించి ప్రతి అర్జీని క్షుణ?ంగా పరిశీలించి అర్జీదారుడు సంత ృప్తి చెందేస్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అధికారి తన లాగిన్ లో ఉన్న అర్జీలను అదే రోజు చూసి యాక్సెప్ట్ చేయడం లేదా సంబంధిత శాఖకు ఫార్వర్డ్ చేయాలన్నారు. ఇంకా 183 దరఖాస్తులును వ్యూ చేయలేదని చూడ్డానికి ఇబ్బంది ఏంటని కలెక్టర్ ప్రశ్నించారు. డివిజన్, మండలం, మున్సిపాలిటీలలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార అర్జీలను ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు మినిట్స్ కాపీలను జిల్లా కేంద్రంలోని పిజిఆర్ఎస్ నోడల్ అధికారికి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు స్వీకరించిన అర్జీలను కూడా పిజిఆర్ఎస్ లాగిన్ లో తప్పనిసరిగా నమోదు చేసే బాధ్యత సంబంధిత తాసిల్దార్లు తీసుకోవాలన్నారు.

పాణ్యం, డోన్, శ్రీశైలం నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు స్వీకరించిన దరఖాస్తులు నమోదవుతున్నాయని సంబంధిత నియోజకవర్గ తాసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అభివ ృద్ధి సూచికల్లోని ఏ పారామీటర్ లో ప్రగతి సాధించకపోయినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. జిల్లాను టాప్ టెన్ లో పెట్టేందుకు ప్రయత్నించాలని కలెక్టర్ సూచించారు. ఇకనుండి కార్యాలయపు దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే రావాలని లేనిపక్షంలో సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ మేరకు జిల్లా అధికారులందరూ దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే పంపాలని లేనిపక్షంలో ఏ దస్త్రాన్ని స్వీకరించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు

జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ మాట్లాడుతూ రీసర్వే గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పిజిఆర్ఎస్ పోర్టల్ లో నమోదు నమోదు చేయడంతో పాటు తక్షణమే పూర్తి చేయాలన్నారు. నంద్యాల, పాణ్యంలలో అధిక దరఖాస్తులు ఉన్నాయని ప్రత్యేక శ్రద్ధతో, నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.**

1) మిడుతూరు మండలం అలగనూరు గ్రామానికి చెందిన రైతు బోయ వెంకటసుబ్బయ్య తనకు గ్రామ పొలిమేరలో సర్వే నంబర్ 143, 142 లో 4.08 సెంట్ల పొలం ఉన్నదని నీరు పారించుకునేందుకు ఎస్సార్బిసి కెనాల్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇస్తే తనతో పాటు మరి కొంత మంది రైతులను ఆదుకున్న వారవుతారని కోరుతూ దరఖాస్తు సమర్పించుకున్నారు.

2) ఆళ్లగడ్డ మండలం సద్దాం కాలనీలో నివాసం ఉంటున్న లక్ష్మీదేవి తన భర్త అనారోగ్య కారణంగా మరణించారని గత నాలుగు సంవత్సరాల నుండి బీమా ఆర్థిక సహాయం పెండింగ్ లో ఉందని చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

3) పగిడ్యాల మండల క్రీడా కేంద్రంలో పనిచేస్తున్న వాచ్మెన్, స్వీపర్ లకు 2023 డిసెంబర్ నుండి వేతనాలు రావడం లేదని వేతనాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 152 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.






## మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి మర్యాదపూర్వకంగా కలిసిన ముద్దం నాగ నవీన్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 20 .పల్లె వెలుగు** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ముద్దం నాగ నవీన్ ... ఈ సందరరేగా నవీన్ మాట్లాడుతూ మంత్రివర్యులు ఫరూక్ సహాయ సహకారాలు వల్ల ఈ పోస్ట్ నాకు రావడం జరిగిందని వారి ఆదరాభిమానాలు నాపై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని వారిని మర్యాదపూర్వకంగా కలిసి క ృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత నమోదు పెద్ద ఎత్తున నిర్వహించాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో: జనవరి 20, పల్లె వెలుగు** జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు పెద్ద ఎత్తున నిర్వహించాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి. సోమవారం పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు కలెక్టర్ మరియు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు సి.నాగరాణి సభ్యత్వ నమోదుపై సమీక్షించారు. ఈ సందరరేగా ఒక లక్ష రూపాయల కంటే ఎక్కువగా సభ్యత్వ రుసుమును సేకరించిన తణుకు తహసిల్దార్, తాడేపల్లిగూడెం మున్సిపల్ కమీషనర్ లను జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ద్వారా సేకరించిన నిధులను సమాజ సేవ కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వరదలు, అగ్ని ప్రమాద బాధితుల సహాయానికి, రక్తదాన కేంద్రాల అభివ ృద్ధికి మరియు ఇతర మానవతా కార్యక్రమాలకు వినియోగించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా అధికారులు ఎక్కువ మొత్తంలో రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని ప్రోత్సహించి, నిధులను సమీకరించాలని సూచించారు. పశ్చిమగోదావరి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అత్యధిక సభ్యత్వ నమోదు ద్వారా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. అత్యధిక సభ్యత్వ నమోదు చేసిన అధికారులను రానున్న గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రత్యేక మెమొంట్ తో అభినందించనున్నట్లు తెలిపారు.

## అవార్డు ప్రధానోస్తవం రక్తదాన శిబిరాన్ని ప్రారంభోత్సవానికి ఎన్ఎండి ఫిరోజ్ ఆహ్వానం

**నంద్యాల ప్రతినిధి. జనవరి 20 . పల్లె వెలుగు** నంద్యాలలో 23వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు మున్సిపల్ పార్క్ లోపల ఆర్ఆర్ హెల్త్ ఫౌండేషన్ మరియు ఆయుష్ యోగా సేవా సమితి ఆధ్వర్యంలో జరుగు రక్తదాన శిబిరం మరియు ఉత్తమ సూార్తిదాయక ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు అవార్డులు ప్రధానం కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగింది.




# బాల్యవివాహాల నిషేధిత చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయండి




## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. జనవరి 20 పల్లె వెలుగు**):బాల్యవివాహాల నిరోధానికి గ్రామ, మండల స్థాయిలో బాల్యవివాహాల నిషేధిత పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటై ప్రజల్లో బాల్యవివాహాల నిరోధంపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా బాల్యవివాహాల నిరోధక చట్ట అమలుపై క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ బాల్యవివాహాల నిరోధక చట్టం లోని ప్రభుత్వ జీఓ లోని 31, 39 లో ఉన్న అంశాలను క్షుణ?ంగా చదివి బాల్యవివాహాల నిరోధకానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామం, మండల స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసుకోవాల్సిన చర్యలపై వివరించాలన్నారు. ఇందుకోసం ఆర్డీవోలు, ఎంపీడీవోలు సమావేశాలు నిర్వహించి గ్రామ మండల స్థాయి కమిటీలు చురుకుగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల నిషేధిత చట్టాన్ని అతిక్రమిస్తే రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా విధించే అంశాలపై ప్రజల్లో విస్త ృత అవగాహన తీసుకురావాలన్నారు. జిల్లాలో ఇంత పెద్ద ప్రభుత్వ యంత్రాంగం వుండి 58 బాల్య వివాహాలను ఆపలేకపోయామన్నారు. బాల్యవివాహాలు ఆపడంతోపాటు ఇరు వర్గాల తల్లిదండ్రులను కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. సచివాలయ మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామీణ అభివ ృద్ధి సంస్థ అధికారులు, స్వయం సంఘ బ ృందాలు, పాఠశాలలు, కళాశాలలు సిబ్బంది చురుకుగా పనిచేసి బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాల కోసం కాళ్లు అరిగేలా తిరగకుండా సంబంధిత ఇళ్లకు వెళ్లి నిరీ?త గడువులోగా ఇచ్చే సంప్రదాయానికి శ్రీకారం చుట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధికారులు బాధ్యత తీసుకొని బాల్యవివాహాలను సమూలంగా అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల కేసులను రిజిస్టర్ చేసి పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి శిక్ష అమలుపరిస్తే ప్రజల్లో అవగాహన వస్తుందన్నారు.లి

బాల్యవివాహాల నిరోధిక చట్టానికి పోలీస్ యంత్రాంగం నుండి పూర్తి సహకారం అందిస్తామని అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు కలెక్టర్ కు వివరించారు. గ్రామస్థాయిలో ఈ చట్టంపై పూర్తి అవగాహన తీసుకొస్తే బాల్యవివాహాలు నియంత్రణ వ్యవస్థకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు.



# ఎంఎస్ఎంఇ యూనిట్ల సర్వే పూర్తి చేయండి







**-వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల . జనవరి 20 . పల్లె వెలుగు జిల్లాలో సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల సంబంధించి పెండింగ్లో ఉన్న సర్వేను ఈ నెల 31వ తేదీలోగా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లతో పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీవోలను ఆదేశించారు. జిల్లాలో ఇంకా 65 వేల యూనిట్ల సర్వే పెండింగ్ ఉందని సచివాలయ సర్వే వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా కమర్షియల్ విద్యుత్ యూనిట్లకు సంబంధించిన డేటాను పంపామని గ్రామ/వార్డు సచివాలయాల వారీగా విభజించి సర్వేలను పూర్తి చేయాలని ఎంపీడీఓ, తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.లి

**వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి**

15 నుండి 50 సంవత్సరాలలోపు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు క ృషి చేయాలని స్వయం సహాయక బ ృందాల సభ్యులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమం కింద నిర్వహిస్తున్న వయోజన విద్యా కేంద్రాలు ఈనెల 23 నుండి ప్రారంభమవుతాయన్నారు. ప్రతి 10 మంది నిరక్షరాసులైన వయోజలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఒక వాలంటరీ టీచర్ ఉంటారని.... సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు నిర్వహించే ఈ కేంద్రాలను జిల్లా అధికారులు సందర్శించి ప్రోత్సహించాలన్నారు. మార్చి 31వ తేదీలోగా 26,000 మంది నిరక్షరాస్యులకు తెలుగులో సంతకం పెట్టడమే కాకుండా అక్షరాలను గుర్తుపట్టేలా నేర్పించాలన్నారు. మార్చి 31 తర్వాత నిర్వహించే ఓపెన్ స్కూల్ పరీక్షల్లో ఉత్తీరు?లయ్యేలా శిక్షణనివ్వాలన్నారు.

## ప్రభుత్వ,ప్రైవేట్ రంగం లో యువత తమ నైపుణ్యంతో ఉద్యోగ అవకాశాలను పొందాలి



నంద్యాల ప్రతినిధి. జనవరి 20 . పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఫోరమ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను నంద్యాలలో సోమవారం నాడు రామక ృష? విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామక ృషా? రెడ్డి విడుదల చేశారు .అనంతరం డాక్టర్ రామక ృషా? రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నోటిఫికెషన్స్ వినియోగించుకోవాలని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగం లో కూడా యువత తమ నైపుణ్యం తో ఉద్యోగ,ఉపాధి అవకాశాలను పొందాలని వారు అన్నారు .అదేవిధంగా చదువుకున్న యువత స్వయంగా తమ స్వసక్తి తో అభివ ృద్ధి చెందాలని ఆయన యువతకు పిలుపు నిచ్చారు .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఫోరమ్ అధ్యక్షులు శ్రీరాములు,నరసింహ రాజు, డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్.రియాజ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు,అధ్యక్షులు ఓబులేసు,వెంకట్ చిన్న,జయన్న రాయలసీమ యూనివర్సిటీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణకొట్కూరు, బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాలతో నిఘా





**-చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా**

ఆత్మకూరు . జనవరి 20 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ మరియు నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం సూచనలతో బ్రాహ్మణకొట్కూరు గ్రామ శివారులలో నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగించడం జరిగింది.ఇప్పటికే డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగింది. ఘటనా స్థలాలకు వెళ్లకుండా ఉన్నచోటు నుంచే నేరాలను పసిగట్టడం జరుగుచున్నది.అలాగే బ్రాహ్మణకొట్కూరు బస్టాండ్ నందు మీటింగ్ కండక్ట్ చేసి, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పైన మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పించడం జరిగినది.





## ఆయుష్ యోగా కేంద్రంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నంద్యాల ప్రతినిధి. జనవరి 20 . పల్లె వెలుగు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 23వ తేదీ నంద్యాల పట్టణంలోని మున్సిపల్ పార్క్ ఆవరణలో గల ఆయుష్ యోగ సెంటర్ నందు రెడ్ క్రాస్ సొసైటీ, ఆయుష్ యోగ సేవ సమితి సభ్యుల సంయుక్త సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డినేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ మరియు యోగా గురువు కండే ఆనంద్ గురూజీ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందఠరేగా కండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు రక్తం అవసరమైనప్పుడు ఎంత కోటీశ్వరుడైన సాటి మనిషి రక్తం ఇవ్వని ఎడల అతని ప్రాణాలకే ముప్పు వస్తుంది, ఎందుకంటే ఎంత డబ్బు వెచ్చించిన రక్తం అనేది దుకాణంలో దొరికే వస్తువు కాదు ఒక చెట్టు నుంచో పుట్టనుంచో వచ్చేది అంతకన్నా కాదు, సాటి మనిషి రక్తదానం చేస్తేనే ఆపదలో ఉన్న ఆ మనిషి బ్రతకగలడు, అందుకే అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అనేవాళ్ళు అప్పట్లో, ఇప్పుడు అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అంటున్నారు.ఎందుకంటే తల్లి జన్మనిస్తుంది రక్తదాత పునర్జన్మను ఇస్తాడు, అటువంటి రక్తదాన శిబిరంలో కులమతాలకు, వర?బేదాలకు అతీతంగా స్త్రీ పురుషులందరూ అత్యధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేయవలసిందిగా కోరడమైనది.గణతంత్ర దినోత్సవం సందఠరేగా రక్తదానం చేస్తున్న వారికి జివి మాల్ వారు 10 శాతం డిస్కౌంట్ కూపను, హెూటల్ పల్లాస్ వారు భోజనం కూపన్స్, ఫ్రెండ్స్ ఫర్ సేవ వారు టీ షర్టు మొమెంటు, రెడ్ క్రాస్ సొసైటీ వారు సర్టిఫికేట్ ఇలా అనేక సంస్థలు రక్తదాతను సముచితంగా గౌరవిస్తూ సహకారం అందించుటకు స్వఛరేదంగా ముందుకు వస్తున్న అనేక సంస్థలకు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం లో ఉన్న అన్ని తాలూకా లలో వున్న ప్రతి పట్టణ, గ్రామాలలో ఉన్న స్వఛరేద సంస్థలు సభ్యులు కూడా తమ తమ సంస్థల పేర్ల మీద బ్యానర్ ఏర్పాటు చేసు కొనవచ్చునన్నారు.కావున పట్టణ ప్రజలు స్వఛరేద సంస్థలు అందరూ కూడా హాజరై రక్తదానం చేసి శిబిరాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వయసున్న ఎవరైనా రక్తదానం చేయవచ్చునని కావున భారీ సంఖ్యలో యువతీ యువకులు పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని, రెడ్ క్రాస్ ద్వారా సేకరించిన రక్తాన్ని దాదాపు 50 శాతం మేర తలస్మియా చిన్నారులకు ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కేంద్రాలకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేసే పలు సేవా కార్యక్రమాలు కూడా నిరంతరం నిర్వహించడం జరుగుతుందని, 23న జరిగే రక్తదాన శిబిరంలో రక్తదానం చేయాల్సిన వారు క్రింది నంబర్లు సంప్రదించగలరని వారు కోరారు.9989983673,8977750583.

# చాగలమర్రి లో ముల్లా అర్హాన్ పుట్టినరోజు సందర్భంగా భారీ లక్కీడ్రా






చాగలమర్రి . జనవరి 20 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో మేయిన్ బజార్ లో ఉన్న యం. బి ఎలక్ట్రానిక్స్ అండ్ సెల్ పాయింట్ అధినేత ముల్లా వసిం అక్రమ్ కుమారుడు ముల్లా ఆర్హన్ అక్రమ్ పుట్టినరోజు సందఠరేగా తన షాపులో షాపింగ్ చేసి ఎలక్ట్రానిక్స్ అండ్ సెల్ ఫోన్ లాంటి వస్తువులు కొనుగోలు చేసిన చాగలమర్రి మండల ప్రజలకు లక్కీ డ్రా కంటెస్ట్ పెట్టించి యం. బి ఎలక్ట్రానిక్స్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యములో భారీగా లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహించారు.ముల్లా ఆర్హన్ పుట్టినరోజు వేడుకలు యాంకర్ రూపా దేవి చాల చక్కగ ఎంటర్టైన్మెంట్ చేస్తూ చక్రపాణి థియేటర్ ఆవరణంలో కేక్ కట్ చేయించి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిపించారు.ఈ లక్కీ డ్రా లో మొదట 5 బహుమతులు భారీగా ప్లాన్ చేసి లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా ఒక లక్ష ఇరవై వేలు ఖర్చు అయ్యే హెూండా యాక్టివా బైక్ ను చాగలమర్రి కోటగడ్డకు చెందిన పర్లపాటి నియాజున్ కైవసం చేసుకున్నారు.రెండవ బహుమతి %బాజుణ% టివి గణేష్ కైవసం చేసుకున్నారు.మూడవ బహుమతి బాల దస్తగిరి ఫ్రిడ్జ్ కైవసం చేసుకున్నారు.నాలుగవ బహుమతి సుధాకర్ వాషింగ్ మిషన్ కైవసం చేసుకున్నారు.ఐదవ బహుమతి ముల్లా మహమ్మద్ బాషా వివో సెల్ ఫోన్ ను కైవసం చేసుకున్నారు.మిగితా కొంత మంది లక్కీ డ్రాలో గెలిచిన వారికి గ్యాస్ స్టవ్ , కుక్కర్లు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో యాంకర్ రూపా దేవి , ముల్లా మహబూబ్ బాషా , ముల్లా ఇర్షాధ్ , ముల్లా వసీం అక్రమ్ , ముల్లా అర్హన్ అక్రమ్ , దాదాపీర్ , షాకీర్ , తదితరులు పాల్గొన్నారు.



# ఉదయ్ రైస్ మిల్ షా టెక్స్ ప్రారోంభోత్సవం







**నంద్యాల బ్యూరో.జనవరి 20 . పల్లె వెలుగు** డోన్ లో నూతనంగా డోన్ నందు కంబాల ఫాడు నందు ఉదయ్ రైస్ మిల్ షా టెక్స్ ప్రారోంభోత్సవం సందరరేగా ఏషియన్ సిమెంట్ ఫ్యాక్టరీ అదినేత గోళ్ల రాజేంద్ర ప్రసాద్(గోళ్ల రాజేష్ )కు ఘణ పట్నం శెట్టి వీర లక్షమయ్య స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గోళ్ల రాజేష్ కు ఘనంగా స్వాగతం తెలిపిన ఉదయ్ రైస్ మిల్ ప్రోప్రైటర్ పట్నం శెట్టి వీరు లక్మయ్యా మరియు వారి సిబ్బంది.ఈ సందరరేగా ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ల రాజేష్ ను పూలమాలలు శాలువాలతో ఘన స్వాగతం తెలిపారు మరియు రిబ్బన్ కట్ చేసి గోళ్ల రాజేష్ నూతన రైస్ మిల్లును ప్రారంభించారు. ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ల రాజేష్ మాట్లాడుతూ ఈ రైస్ మిల్లు దినదినాభివ ృద్ధి చెంది ముందుకు వెళ్లాలని అభినందించారు.మరియు భవిష్యత్తులో మరెన్నో నూతన అనేక ఫ్యాక్టరీలను ప్రారంభించాలని మనస్ఫూర్తిగా ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రముఖ ఏషియన్ సిమెంట్ ఫ్యాక్టరీ అధినేతగోళ్ల రాజేంద్ర ప్రసాద్ (గోళ్ల రాజేష్) ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు పాల్గొని అభినందించారు.



## ఆధార్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోండి



**మహానంది జనవరి 20 పల్లె వెలుగు** మహానంది మండలం గ్రామాల్లోని సచివాలయాల్లో నిర్వహించే ఆధార్ స్పెషల్ క్యాంపు లను విద్యార్థులు,ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మహబూబ్ దౌల తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఈనెల గాజులపల్లె 21,22,తిమ్మాపురం 23, బుక్కాపురం 24,తేదీలలో గ్రామాల్లోని సచివాలయాల్లో ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంప్ నిర్వహిస్తారన్నారు.చిన్న పిల్లల నమోదు, పేరు,అడ్రస్ మార్పులు,చేర్పులు వంటి వాటిని ప్రత్యేక మొబైల్, చేసుకోవచ్చున్నారు.నాలుగు రోజులపాటు గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తారని,ఈ అవకాశాన్ని విద్యార్థులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తమ్మడపల్లె గ్రామంలో ప్రారంభమైన రీ సర్వే.



**మహానంది జనవరి 20 పల్లె వెలుగు** మహానంది మండలం తమ్మడపల్లె గ్రామ పంట పొలాల్లో రీ సర్వేను తహసిల్దార్ పి.రమాదేవి ప్రారంభించారు.ఈ సందరరేగా తహసీల్దార్ మాట్లాడుతూ రీ సర్వేలో భాగంగా రైతుల సమక్షంలోనే కొలతలు వేసి భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు.రైతులు సహకరించాలని ఏవైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించిన ధ్రువపత్రాలు చూపించి సమస్య పరిష్కరించుకోవడానికి ఇది మంచి సువర? అవకాశం అన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ బి.కామేశ్వర్ రెడ్డి,మండల సర్వేయర్ రఫీ,జడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి,టిడిపి మండల అధ్యక్షుడు ఉల్లి మధు,టిడిపి నాయకులు శ్యామల జనార్దన్ రెడ్డి,ఆర్.ఎస్ శ్రీనివాసులు,వీఆర్వోలు,గ్రామ సర్వేయర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## హత్యాయత్నం కేసులో నిందితుడికి ఐదేళ్లు జైలు శిక్ష



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 20 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాల్ సింగ్ రాణా ఉత్తర్వులు మేరకు ఆళ్లగడ్డ డిఎస్పి రవికుమార్ మరియు పట్టణ సీఐ చిరంజీవి ఆధ్వర్యంలో సాక్షులను త్వరతగతిన కోర్టు నందు హాజరు పెట్టారు వివరాలకు వెళితే ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018లో జరిగిన హత్యాయత్నం కేసుకు సంబంధించి కోట్లు తీర్పు వెల్లడించింది మహమ్మద్ రఫీ అలియాస్ పెద్దలాలు అనే వ్యక్తిపై నేరం ఎళీళీజువు కావడంతో ఆళ్లగడ్డ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శైలజ ముద్దాయికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు ఈ కేసులో విచారణ అధికారి గా ప్రీతం రెడ్డి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాల్ రెడ్డి ప్రసాదరావు తమ వాదనలు వినిపించారు

## ఖోఖో ప్రపంచకప్ పోటీల్లో గెలుపొందిన భారత జట్టు కు అభినందనలు తెలిపిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రికొలుసు పార్థసారథి

**ఏలూరు చీఫ్ బ్యూరో, జనవరి, 20 పల్లె వెలుగు** ఢిల్లీలో జరిగిన ఖోఖో ప్రపంచకప్ పోటీల్లో భారత జట్లు విజేతలుగా నిలవడం పట్ల గ ృహ నిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారు హర్షం వ్యక్తం చేశారు. ప్రపం చ వ్యాప్తంగా అనేక దేశాలు పోటీల్లో తలపడగా ఫైనల్ మ్యాచ్‌లో భారత్ జట్లు విజయం సాధించడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఈ సందరరేగా భారత జట్టుకు ఆయన అభినందనలు తెలియజేయడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా దేశ కీర్తిప్రతిష్టలను పెంపొందించేలా ఇండియా టీంలు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు




## వివో ఏల పై రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 20 . పల్లె వెలుగు** రాజకీయ వేధింపులు తొలగింపులు ఆపాలని బేతంచెర్ల వివోఏ లక్ష్మీదేవి ఆత్మహత్య ప్రయత్నానికి కారకులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వివోఏ సంఘం నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాకు ఏపీ వెలుగు యానిమేటర్ల ఉద్యోగుల సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు కే సోమన్న అధ్యక్షతన జరిగిన ధర్నాకు వివోఏల సంఘం జిల్లా కార్యదర్శి తిరుపతయ్య హాజరై మాట్లాడుతూ వివో రాజకీయ వేధింపులు తొలగింపులు ఆపాలని చాలా సందరాల్లో అధికారులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు వినతి పత్రాలు ఇచ్చిన వివో ల పై రాజకీయ వేధింపులు తొలగింపులు ఆగడం లేదని వివోఏలను తొలగించలన్న ఉంచాలన్న గ్రామ సంఘం తీర్మానం కంపల్సరీ అయినా రాజకీయంగా ఎటువంటి జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించకుండా రాజకీయంగా తొలగింపు చేయడం వలన వివోఏలు మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంటున్నారని.బేతంచెర్ల సంబంధించి లక్ష్మీదేవి ఆత్మహత్య ప్రయత్నం కారకులైన ఏపిఎం ను మరియు సీసీలను వెంటనే సస్పెండ్ చేసి వెంటనే అరెస్టు చేయాలని తొలగించిన వివో ఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వివోఏలకు సంబంధించిన గత ఆరు నెలల నుండి ఎటువంటి గౌరవ వేతనం రావడం లేదని అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని నంద్యాల జిల్లాలోని వివో ఎ లు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ఏపీ వెలుగు యానిమేటర్ల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, వెంకటరమణ, భాస్కర్, రామ్ మద్దిలేటి, మధు, నాగేంద్ర, క ృషా?రెడ్డి లో నాయకత్వం వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివోఏలు 150 మంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ గ్లాసులు అమ్మరాదు ు కమిషనర్ హరిప్రసాద్.



**.బేతంచెర్ల జనవరి 20 పల్లె వెలుగు** బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలో వ్యాపారం నిర్వహిస్తున్న జనరల్ స్టోర్స్ మరియు ఫ్యాన్సీ స్టోర్స్,షాపుల యజమానులకు బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ హరి ప్రసాద్ ఈ నెల 21 వ తేది మంగళ వారం నగర పంచాయితీ కార్యాలయం నందురక రకాల ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్ వ్యాపారులతో సమావేశం నిర్వహింపబడునని సోమవారం తెలిపారు.ఎపి.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పట్టణంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ బాటిళ్లు అమ్మకం జరుపరాదని తెలిపారు.అట్లు జరుపుట వలన పట్టణం లో బహిరంగ ప్రదేశాలలో సంచరిస్తున్న పశువులుప్లాస్టిక్ బ్యాగ్స్ తిని చనిపోవుతున్నాయి. కనుక రూల్స్ కు విరుద్ధంగా అమ్మకాలు జరిపినచో, ఎలాంటి ముందస్తు నోటీసును ఇవ్వకుండా, జరిమానాలు విధించి,అ మ్మినవారిపై, పురపాలక చట్టం 1965 ప్రకారం తగిన చర్యలు తీసుకొన బడునని కమిషనర్ తెలియ జేయుచు,ఈ విషయంపై జనవరి 21 మంగళవారం పంచాయతీ కార్యాలయం నందు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు నగర పంచాయితి కార్యాలయం నందు సమావేశం నిర్వహించబడును. అలాగే నగర పంచాయతీ పరిధిలో వ్యాపారం చేస్తున్న చికెన్, మటన్ మరియు చేపల వ్యాపారస్తులకు నిర్వహిస్తున్న షాప్ యజమానులకు కూడా ఈపద్ధతి వర్తిస్తుందని తెలిపారు.పూర్తి వివరాలను మంగళవారం జరిగే సమావేశని హాజరై పూర్తి వివరాలు తెలుసుకొన వలయునని పట్టణ ప్రజలకు తెలియ జేశారు.

## శివ స్వామి, నరసింహ స్వామి దుస్తులు పంపిణీ

**నంద్యాల ప్రతినిధి. జనవరి 20 . పల్లె వెలుగు** నంద్యాల చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో అరుంధతి నగర్ హరిజన వాడ , టెక్కె, తిరుపాడు గ్రామం, తోట లైన్ కు చెందిన తరుణ్, విఘ్నేష్, అనిల్, నాగార్జున కు శివ స్వామి, నరసింహ స్వామి దుస్తులు ఇవ్వడం జరిగింది. దుస్తులు ఇచ్చిన దాతలు సమత విద్యా సంస్థల అధినేత కుటుంబ సభ్యులు.ఈ కార్యక్రమంలో బాల చంద్రుడు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమంలో మేము పాల్గొనడం మాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు.







# శ్రీశైలం లో సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

శ్రీశైలం. జనవరి 20 . పల్లె వెలుగు

శ్రీశైలం లో సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం లోక కల్యాణం కోసం షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం సోమవారం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం.ప్రతి మంగళవారం మరియు క ృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారి సేవగా) నిర్వహించ బడుతున్నాయి.కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, ద ృష్టి దోషాలు మొదలైనవి తొలగి పోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.ఈ అభిషేకానికి ముందుగా దేశంశాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రక ృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమ ృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామ ృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్లు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.





# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి.





## స్మార్ట్ సిటీ పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 20పల్లె వెలుగు

స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో చేస్తున్న అభివ ృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతున్న సిటీ ఆపరేషన్ సెంటర్(నగరపాలక సంస్థ కార్యాలయం), మల్టి లెవల్ కార్ పార్కింగ్, గరుడ వారధి లో పెండింగ్లో ఉన్న సుందరీకరణ, మురుగునీటి కాలువలు, వినాయక సాగర్ వద్ద పెండింగ్ లో ఉన్న కూరగాయల మార్కెట్, స్విమ్మింగ్ పూల్ పనులను ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో కలసి సోమవారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో బాగంగా నగరంలో అనేక అభివ ృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అన్ని అభివ ృద్ధి పనులకు గడువు ఇవ్వడం జరిగిందని అన్నారు. అన్ని గడువు లోపు నాణ్యతలో పూర్తి చేయాలని అన్నారు. కొర్లగుంటా వద్ద మురుగునీటి కాలువ నిర్మాణంపై ఎక్కువ పిర్యాదులు వస్తున్నాయని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈ.ఈ. చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రాజు, మధు, రమణ, లలిత, వెంకట ప్రసాద్, ఏ.సి.పి. బాలాజి, ఏఈకాం ప్రతినిధి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.





# శ్రీశైలం లో సాంస్కృతిక కార్యక్రమాలు




శ్రీశైలం. జనవరి 20 . పల్లె వెలుగు శ్రీశైలం లో సాంస్కృతిక కార్యక్రమాలు లలో భాగంగా విభూది లోవరాజు మరియు వారి బ ృందం, రాజమండ్రి వారిచే భక్తమార్కండేయ అనే అంశంపై బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ కార్యక్రమానికి సహాయకులుగా విభూతి శ్రీనివాసరాజు, విర్నాల సుబ్బలక్ష్మి సహాకారాన్ని అందించనున్నారు.

కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి.

# కీయా పరిశ్రమరాకతో వేలాదిమందికి ఉపాధి .

## కియా సెలీ'స్పాట్ వద్ద సుందరీకరణ పనులు పరిశీలిస్తున్న మంత్రి సవిత





అనంతపురం చీఫ్ బ్యూరో జనవరి 20పల్లె వెలుగు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం ఎర్రమంచి గ్రామ వద్ద కియా కంపెనీ ఎదురుగా సెలీ'స్పాట్ వద్ద సుందరీ కరణ పనులు పరిశీలించిన మంత్రి సవిత ఈ సందర్భంగా ఆమె సందర్భంగా మాట్లాడుతూ విజనరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూర ద ృష్టితో కియా లాంటి అంతర్జాతీ యపరిశ్రమ రాకతో వేలాది మంది ఉద్యోగ ఉపాధి కలిగిందని , గొల్లపల్లి రిజర్వాయర్ రావడంతో వేలాది ఎకరాలకు సాగునీరు తాగునీరు సమస్య తీరిందని , మంత్రి సవితతెలిపారు. జాతీయ రహదారి కావడంతో ఇటువైపు వెళుతున్న ప్రయాణికులు కీయా కంపెనీ వద్ద సెలీ' తీసుకుంటున్నారు. మరింత సుందరీకరణ చేయాలని ఉద్దేశంతోనే పనులు ప్రారంభించాలని తెలిపిన మంత్రి సవిత గారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# యజమానుల సమక్షం లోనే భూములను రీ-సర్వే



శిరివెళ్ల జనవరి 20 :- యజమానుల సమక్షం లోనే భూములను రీ-సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు నంద్యాల జిల్లా సర్వే శాఖ ఉన్నతాధికారులు శ్రీరామమోహన్, కె చెన్నయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మండల సర్వేయర్ చిన్న మల్లయ్య అధ్యక్షతన విలేజ్ సర్వేయర్లకు భూమల రీ సర్వే పై దిశా నిర్దేశం చేశారు.

మండల పరిధిలోని జీనపల్లె గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. యజమానులను భూమి వద్దకు పిలిపించి హద్దులు చూపించేందుకు మూడుసార్లు అవకాశం కల్పించి అప్పటికీ రాకుంటే వీడియోకాల్ ద్వారా ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. గతంలో చేసిన పొరపాట్లు పునరావ ృతం కాకుండా రోజుకు 20 నుంచి 25 సర్వే నెంబర్ లు పూర్తి చేసేందుకు ప్రభుత్వం వెసలు బాటు కల్పించినట్లు భూ సర్వే శాఖ ఉన్నతాధికారులు తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com